VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER QEAC No. E334
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

-Host On Your Domain
-Hosting / Admin Panel
-Page Builder / Social Links
-Responsive Design
-Advertisement Spaces
-Search Engine Optimization
-XML Sitemap
-Automatic Software Updates
Publish Your Newspaper/Website Online
Contact Us : 9666136456

సంపుటి: 4 సంచిక: 3, పేజీలు - 08

గురువారం, ఏప్రిల్ 25, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# కేసీఆర్‌కు కఠిన సవాల్

## - చాణక్యం చూపించి పార్టీ ఉనికిని కాపాడుకుంటారా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో బీఆర్ఎస్‌కు ఎనిమిది నుంచి పది సీట్లు వస్తున్నాయని సర్వేలు చెబుతున్నాయి కష్టపడితే మరో రెండు, మూడు సీట్లు వస్తాయని కేసీఆర్, కేటీఆర్ పదే పదే చెబుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ సర్వేల పేరుతో కేసీఆర్ పార్టీ శ్రేణుల్లో నమ్మకాన్ని కలిగించారు. కేటీఆర్ కూడా వంద స్థానాల్లో విజయం ఖాయమని చెబుతూ వచ్చారు. కానీ చివరికి ఫలితం తేలిపోయింది. ఆ తర్వాత ఓటమి ఖాయమని రెండు వారాల ముందే తేలిందని కానీ అప్పుడు అభ్యర్థుల్ని మార్చలేం కదా అని ఆయన పార్టీ నేతలకు చెప్పినట్లుగా ప్రచారం జరిగింది. నిజానికి అప్పట్లో బీఆర్ఎస్ ఓడిపోతుందని ఎక్కువ మంది అనుకోలేదు. ఇప్పుడు కేసీఆర్ కేసీఆర్ సర్వేల్లో ఎనిమిది నుంచి పది సీట్లు అని చెబుతున్నారు కానీ గెలుస్తుందని బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా నమ్మలేకపోతున్నారు.

### పార్టీ ఉనికి కాపాడుకోవాలంటే కనీసం ఐదు లోక్ సభ సీట్లు అయినా సాధించాలి

బీఆర్ఎస్ పార్టీ తక్షణ కర్తవ్యం కనీసం ఐదు లోక్ సభ సీట్లు సాధించడం. అలా సాధిస్తేనే ఇంకా ప్రజలు ఆ పార్టీ వైపు ఉన్నారన్న అభిప్రాయం ఏర్పడుతుంది. ఒకటి లేదా రెండు సీట్లకు పరిమితమైతే వారు కూడా పార్టీలో ఉంటారన్న గ్యారంటీ ఉండదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఏర్పడిన పరిస్థితులు బీఆర్ఎస్ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. దశాబ్దన్నర తెలంగాణ రాష్ట్ర ఉద్యమం, దశాబ్దకాల అధికారం అనుభవించిన పార్టీ ఒక్క ఓటమికే తీవ్ర సమస్యలు ఎదుర్కొంటోంది. వంద రోజుల్లో రాష్ట్రంలో జరిగిన ఈ పరిణామం రాజకీయవర్గాలను విస్మయానికి గురిచేస్తోంది. అసెంబ్లీ ఎన్నికలు ఆగం చేయగా కళ్ళముందున్న లోక్ సభ ఎన్నికల గండాన్ని గట్టెక్కి కొన్ని స్థానాల్లోనైనా 'పరువు' నిలబెట్టుకోవడం ఆ పార్టీకి అందించే అత్యవసరమైన ఆక్సిజన్ గా మారనున్నది. అనేక అవాంతరాల మధ్య సానుకూల పరిస్థితి కోసం కేసీఆర్ తో పాటు ఆయన కుటుంబం సర్వశక్తులొడ్డుతోంది. లోక్ సభ ఎన్నికల ఫలితాలు కనీసం ఊపిరిపోయకపోతే ఆ పార్టీ రాజకీయ భవితవ్యం ప్రశ్నార్ధకంగా మారడం ఖాయంగా కనిపిస్తోంది.

### ప్రజలు ఘోరంగా ఓడించలేదు బలమైన ప్రతిపక్ష స్థానం ఇచ్చారు

అసెంబ్లీ ఎన్నికల్లో అధికారానికి దూరం అయినా 39 మంది ఎమ్మెల్యేలతో బలమైన ప్రతిపక్షంగానే ఉన్నారు. కానీ ఆ ప్రతిపక్ష స్థానాన్ని బీఆర్ఎస్ కాపాడుకోగలదా అన్న ప్రశ్న ఈ మూడు నెలల్లోనే వచ్చింది. అధికారం ఉందని వలస వచ్చిన నేతలు అధికారం పోగానే తిరుగుముఖం పట్టారు. నిన్నా మొన్నటి ఎవరు ఏ పార్టీలో గెలిచినా బీఆర్ఎస్ పార్టీలో చేరిపోతారనే

6లో

# కాంగ్రెస్‌తో జాగ్రత్త



## - మోదీ హెచ్చరిక

- అమెరికాలో వారసత్వ పన్నుపై శామ్ పిట్రోడా ప్రశంసలు
- ప్రజల ఆస్తులను కాంగ్రెస్ లాక్కుంటుందని మోదీ ఆరోపణ
- ఎల్ఐసీ స్లోగన్ జిందగీ కే సాత్ భీ, జిందగీ కే బాద్ భీ ప్రస్తావన

6లో

# రేవంత్ రెడ్డి సవాలు స్వీకరిస్తా

## - అదే జరిగితే రాజీనామా, ఇక పోటీ చేయను



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది తొండి రాజకీయం అని.. ఆయన ఇచ్చిన సవాలును తాను స్వీకరిస్తున్నానని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆగస్టు 15 లోపు ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే నేను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్ రావు తేల్చి చెప్పారు. మళ్ళీ ఇక తాను ఎన్నికల్లో పోటీ చేయబోనని తనకు పదవులు ముఖ్యం కాదని హరీష్ రావు అన్నారు."రైతు రుణమాఫీ, ఇచ్చిన హామీలు చేయకపోతే నువ్వు నీ సీఎం పదవికి రాజీనామా

6లో

# డబుల్ సెంచరీకి మీరంతా సిద్ధమా.?



## - 175 స్థానాలు గెలవాల్సిందే

**శ్రీకాకుళం (ప్రశ్న న్యూస్)** ఈ "సిద్ధం" వైఎస్సార్ సీపీ జైత్రయాత్రకు సంకేతం అని ప్రజలను మోసం చేస్తున్న ప్రతిపక్షాల కూటమి చెంపచెళ్లుమనిపించేందుకు మీరు సిద్ధమా అంటూ సీఎం జగన్ అడిగారు. సిక్కోలు ప్రజలు సింహాల్లా కదలి వచ్చారని అన్నారు. సిక్కోలులోని జనసునామి చూస్తుంటే 25కు 25 ఎంపీలు, 175కు 175 ఎమ్మెల్యే స్థానాలు గెలవడం ఖాయం అని సీఎం జగన్ అన్నారు. వైఎస్సార్ జిల్లా నుంచి శ్రీకాకుళం వరకూ జన సముద్రాలే కనిపించాయని శ్రీకాకుళం జిల్లాలో జన సముద్రం కనిపిస్తోందని అన్నారు.

### డబుల్ సెంచరీకి మీరంతా సిద్ధమా.?

"రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరుకు జన సునామీ చూశాం. విద్యా, వైద్య, ఆరోగ్యం రంగాల్లో మార్పులు తీసుకువచ్చాం. గ్రామ స్వరాజ్యంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. 58 నెలల్లో పేదల బతుకుల్లో వెలుగు నింపాం. మరో 18 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి. మీకు మంచి జరిగి ఉంటే ఓటు వేయండని అడిగే ధైర్యమే సిద్ధం. మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 99 శాతం నెరవేర్చాం. పొత్తులు పెట్టుకుని కుట్రలు చేస్తూ దిగజారిపోయారు. ఎన్నికల్లో డబుల్ సంచరీ కొట్టేందుకు మీరంతా సిద్ధమా? రాష్ట్ర చరిత్రలో మరో చారిత్రక విజయాన్ని చేరుకునేందుకు మీరంతా సిద్ధమా డబుల్ సెంచరీ కొట్టేందుకు మీరంతా సిద్ధమేనా పేదల వ్యతిరేక కూటమికి చెంప చెళ్లు అనిపించేందుకు మీరంతా సిద్ధమేనా? మన ప్రభుత్వంలో నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించేందుకు మెరుగుపడిన ప్రభుత్వ వైద్య రంగం సిద్ధం. ఇంటికే పౌర సేవలు అందించే వాలంటీర్ వ్యవస్థ

6లో

# వైఎస్సార్‌ను బూతులు తిట్టిన బొత్స తండ్రి సమానులా.?

## - జగన్‌పై షర్మిల సెటైర్లు



**గుంటూరు (ప్రశ్న న్యూస్)** వైఎస్ రాజశేఖర్ రెడ్డిని, విజయమ్మను గతంలో తిట్టిన బొత్స సత్యనారాయణ ఇప్పుడు తండ్రి సమానులని జగన్ అనడంపై షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని రేపల్లె నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాసభ నిర్వహించారు. ఈ సభలో జగన్ పై విమర్శలు గుప్పించారు. విజయనగరంలో

6లో

# కాళేశ్వరం వెళదాం రా

## - వరంగల్‌లో కేసీఆర్‌కు రేవంత్ సవాల్

- పంద్రాగస్ట్ లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి హామీ
- హరీశ్ రావు రాజీనామా పత్రాన్ని జేబులో సిద్ధంగా పెట్టుకోవాలని సూచన
- అసెంబ్లీకి రాని కేసీఆర్ టీవీ స్టూడియోల్లో కూర్చొని గంటలపాటు ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శ



**వరంగల్ (ప్రశ్న న్యూస్)** అసెంబ్లీకి రమ్మంటే రాకుండా టీవీ చర్చల్లో కేసీఆర్ గంటలు గంటలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రూ. లక్ష కోట్లు పెట్టిన కాళేస్వరం కూలిపోయిందన్నారు. దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్టుకు కలసి వెళదాం ఆయన కట్టిన అద్భుతమేంటో చూపిస్తామని రావాలని సవాల్ చేశారు. హరీశ్ రావు తన రాజీనామా పత్రాన్ని జేబులో సిద్ధంగా పెట్టుకోవాలని ఎందుకంటే పంద్రాగస్ట్ లోగా తాము రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ మాదిరిగా హరీశ్ రావు మాట తప్పవద్దని సూచించారు. వరంగల్‌లో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్ రావు సవాల్ చేశారని, అందుకే రాజీనామా పత్రం సిద్ధం చేసుకోవాలన్నారు. రామప్ప శివుడి సాక్షిగా, వేయి స్తంభాల గుడి సాక్షిగా, భద్రకాళి అమ్మవారి సాక్షిగా మాట ఇస్తున్నా పంద్రాగస్ట్ లోగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తా నీ సంగతి తేలుస్తానని హరీశ్ రావును ఉద్దేశించి అన్నారు. వరంగల్ లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహింగసభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలపై చర్చకు

6లో

# యాదాద్రి పవర్ ప్లాంట్‌కి లైన్ క్లియర్

## - విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి, కేంద్ర అటవీ పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చింది. గత కొంత కాలం నుండి సిద్ధంగా ఉండి అనుమతులకోసం జెన్కో ఎదురు చూస్తోంది. తీయితే కేంద్ర అటవీ ప ర్యావరణ శాఖ అనుమతి ఇవ్వడంతో ఇక విద్యుత్ ఉత్పత్తికి జెన్కో సన్నాహాలు

6లో

# వై కాంట్ పులివెందుల.?

## - సీఎం జగన్‌కు చంద్రబాబు సవాల్

- 175కి 175 స్థానాలు గెలుస్తామన్న సీఎం జగన్
- పులివెందులలో గెలవగలవా? అంటూ చంద్రబాబు సవాల్
- ఏ ముఖం పెట్టుకుని ఓటు అడుగుతావు అంటూ ఎద్దేవా
- అభివృద్ధి చేసే పార్టీలకు ఓటేయాలని పిలుపు



విజయనగరం (ప్రశ్న న్యూస్) విజయనగరం జిల్లా నెలిమర్లలో ప్రజాగళం-వారాహి విజయభేరి సభకు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ సీఎం జగన్ కు సవాల్ విసిరారు. టెక్కలి నియోజకవర్గం అక్కవరంలో మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్ ఈసారి ఎన్నికల్లో 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలకు చంద్రబాబు నేడు నెల్లిమర్ల నుంచి

6లో

# ఈ దద్దమ్మలకు దమ్ములేదు

## - మెడలు వంచి హామీలు అమలు చేయిస్త



మిర్యాలగూడ (ప్రశ్న న్యూస్) కేసీఆర్‌ను తిట్టి పబ్బం గడుపుకోవాలనే తప్ప కాంగ్రెస్ నాయకులకు మరే పనీ లేదని కేసీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో పంటలు ఎండబెట్టారని రైతుబంధు ఎగ్గొట్టారని అన్నారు. రైతుబంధు కూడా ఐదెకరాలు ఉన్నోళ్లకే ఇస్తామని మాట్లాడుతున్నారని అన్నారు. ఏం పోయింది మీ అబ్బసొత్తా? ఇచ్చేందుకు మీకు ఏం బాధైందని కేసీఆర్ విమర్శలు చేశారు. బస్సు యాత్రలో భాగంగా బుధవారం సాయంత్రం మిర్యాలగూడలో జరిగిన కార్యక్రమంలో కేసీఆర్ మాట్లాడారు. "అనాడు నీళ్ల కోసం నిధులు ఉద్యోగాల కోసం ఉద్యమించి తెలంగాణ

6లో



# జగన్ సైకో పాత్, సోషియో పాత్

- నెల్లిమర్లలో వారాహి విజయభేరి-ప్రజాగళం సభ
- హాజరైన పవన్ కల్యాణ్, చంద్రబాబు
- రూ.65 కోట్లు ట్యాక్స్ కట్టేవాడ్ని, రాజకీయాల్లో డబ్బు సంపాదించాల్సిన అవసరం ఏముంది?
- వైసీపీ వ్యతిరేక ఓటు చీలడం తనకు ఇష్టం లేదన్న పవన్
- అన్ని వర్గాల వారు నలిగిపోతుంటే చూడలేక పొత్తు కుదుర్చుకున్నట్లు వెల్లడి

విజయనగరం (ప్రశ్న న్యూస్) జగన్ సైకో పాత్ మాత్రమే కాదు సోషియో పాత్ కూడా ఎవరు నవ్వినా, ఎవరు తెల్ల దుస్తులు వేసుకున్నా, ఎవరు సంతోషంగా ఉన్నా చూడలేడు అంటూ జనసేనాని పవన్ కల్యాణ్ విమర్శించారు. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో ఏర్పాటు చేసిన వారాహి విజయభేరి-ప్రజాగళం ఉమ్మడి ప్రచార సభకు చంద్రబాబుతో కలిసిన హాజరైన పవన్ కల్యాణ్ సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. తనకు వైసీపీ వ్యతిరేక ఓటు చీలడం ఇష్టం లేదని, తానేమీ సరదాకు ఈ మాట అనడం లేదని స్పష్టం చేశారు. యువత, మహిళలు ఇలా ప్రతి ఒక్కరినీ మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపకపోతే తనకు గానీ, చంద్రబాబుకు గానీ, ఏ రాజకీయనాయకుడికి గానీ ఏమీ

6లో

# బీజేపీ ఇంటింటా ప్రచారంలో దోర్నాల రాజశేఖర్



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో మే 13న జరగబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బిజెపి ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. 238 బూత్ అధ్యక్షుడు దోర్నాల రాజశేఖర్ ఆధ్వర్యంలో యువ నాయకులు , చెలిమెల నవీన్ తో కలిసి ధర్పల్లిలో తన బూతు కు సంబంధించిన ప్రతి ఓటరు ను కలుస్తూ బిజెపికి ఓటు వేస్తే నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారు. ప్రపంచం మెచ్చిన నాయకుడు విశ్వగురు మనకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నారు. గ్రామ పంచాయతీలో నిధులు కేంద్రం నుంచే వచ్చాయి ఇలా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా వికాస్, సబ్కా ప్రయాజ్, అని పేదలు, యువత, రైతులు, మహిళలు, పేదల సంక్షేమం, మహిళ సాధికారత, యువత ఉద్ధరణ, రైతుల ఆత్మ గౌరవం సంబంధించిన ఇలాంటి స్కీములు ఎన్నో ఉన్నాయి అన్నిటికంటే ముందు 500 ఏళ్ల క్రితం సమాధి అయినా అయోధ్యలో రామ మందిరం నిర్మించి బిజెపి సత్తా ఏమిటో దేశ ప్రజలకు చూపించారు. ఇలాంటి నరేంద్ర మోడీకి మనమందరం సపోర్ట్ చేయాలని ప్రతి ఓటర్ల ను కలిసి వివరంగా తెలియజేస్తున్నారు. ఎన్నికల రోజు కమలం పువ్వు గుర్తుకు ఓటేసి స్థానిక ఎంపీ ధర్మపురి అరవింద్ ను గెలిపించాలని కోరుతూ ప్రచారం సాగిస్తున్నారు.బూత్ అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రచారంలో మేము కలిసిన ప్రతి ఓటరు నరేంద్ర మోడీకి ఓటేస్తామని అంటున్నారని చాలా మంచి స్పందన ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు చెలిమెలా నవీన్, బూత్ అధ్యక్షుడు దోర్నాల రాజశేఖర్, రితీష్ క్రిష్ణ,నందు,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల ఫలితాలలో అమ్మాయిలదే పై చేయి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాల ఇంటర్ ఫలితాలలో ఆదర్శ కళాశాల ధర్పల్లి విద్యార్థులు ద్వితీయ సంవత్సరం నందు 93 శాతం ప్రథమ సంవత్సరం లో 89 శాతం ఫలితాలను పొందడంతో పాటు అన్ని గ్రూపులలో మండల ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని ప్రభంజనం సృష్టించారు.పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్ర సాహెబ్ తెలిపిన వివరాల ప్రకారం ద్వితీయ సంవత్సరం ఎంపీసీ నందు నాయిడి రచన 945/1000 సాధించి మండల ప్రథమంగా నిలిచింది, ద్వితీయ సంవత్సరం బైపిసి నందు కేటి రాజశ్రీ 980/100 మార్కులు పొంది మండల ప్రథమ స్థానం సాధించింది. కే. శ్రీజ, నామ చందన ఇద్దరూ 966/100 మార్కులు సాధించి జంటగా మండల ద్వితీయ స్థానం పొందారు. ప్రథమ సంవత్సరం ఫలితాలు- ఎంపీసీ నందు బి. ఆర్తి 460/479 మార్కులు సాధించి మండల ప్రథమంగాను ఎం ప్రవళిక, డి కీర్తన ఇద్దరూ 452/470 మార్కులు పొంది ఇద్దరూ ద్వితీయ స్థానం సాధించారు. అలాగే బైపిసి ప్రథమ సంవత్సరం నందు ఎడ్ల సంజన 435/440మార్కులు సాధించి మండల ప్రథమ స్థానం గాను, కే కీర్తన 431/440 మార్కులు పొంది ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే సీఈసీ ప్రథమ సంవత్సరం నందు ఎం నవీన్ 422/500 మార్కులు సాధించి మండల ప్రథమంగా నిలిచాడు. సీఈసీ సెకండియర్ నందు 779/100మార్కులు సాధించి కే మాధురి కళాశాల ప్రథమంగా నిలిచారు. ఇంత మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు అధ్యాపకులు ,పిటిఏ సభ్యులు అభినందించడం జరిగినది.

## ప్రభుత్వ స్థలాలు అమ్మే బిజెపి కావాలా దేశ అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ కావాలా.? మంత్రి సీతక్క



**ములుగు(ప్రశ్న న్యూస్)** ములుగు.జిల్లా.వేంకటా పూర్ మండల%శీ%లో నల్లగుంట రామాంజ పూర్ గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల తో సమావేశం అయి.మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలని అభ్యర్థించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పేదలకు ఏడాదికి 100 రోజులు పని కల్పించాలని ఉపాధి హామీ చట్టం తీసుకచ్చిందని కానీ ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం కేవలం ఏడాదికి 42 రోజులె పని కల్పిస్తుంది అని మళ్ళీ కేంద్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏడాదికి 100 రోజులు పని కల్పించడం తో పాటు గతంలో మాదిరిగానే పని ముట్లు అందిస్తామని ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలు అందిస్తామనిమహిళలు, యువకులు, శ్రామికులు, రైతులతో పాటు ప్రతీ ఒక్కరికి సమన్యాయం అందించాలన్నదే రాహుల్ గాంధీ లక్ష్యంమీరు బలరాం నాయక్ కి తోడుగా నిలవండి.నేను మీకు అండగా ఉంటాను.

యువకుల బలిదానాలు చూసి సోనియామ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది.కానీ ఇచ్చిన తెలంగాణను కెసిఆర్ దుర్మార్గపు పాలనతో సర్వనాశనం చెశారు.కల్వకుంట్ల కుటుంబ పాలనలో రాష్ట్రాన్ని అన్ని రకాలుగా దోచుకున్నారు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు10ఏళ్ల కేసీఆర్ పాలనలో అవినీతి, ఆక్రమాలు తప్ప ఏమి లేదు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో 5.న్యాయలతో ప్రజలకు న్యాయం జరుగుతుందిమహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించాలని మంత్రి సీతక్క అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు

# సికింద్రాబాద్‌లో కాంగ్రెస్‌దే గెలుపు

## – కేసీఆర్ ను నమ్మితే పద్మ రావు మునిగినట్టే



**సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లోనూ అదే సీన్ రిపీట్ చేయాలని భావిస్తోంది. అందుకు బలమైన అభ్యర్థులను బరిలోకి దింపి గెలుపు వ్యూహాలను రచిస్తోంది. ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి అన్నీ తానై ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. రోజూ రెండు మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో కార్నర్ మీటింగ్‌లు, సభలకు హాజరై అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ నామినేషన్ దాఖలు సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రోడ్‌షో మాట్లాడిన ఆయన కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని చెప్పారు. ఈ సారి సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానంలో ఏ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తుందని అన్నారు. 2004, 2009లో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గెలిచిందని కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారాన్ని చేపట్టిందని గుర్తు చేశారు. ఈసారి సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ జెండా ఎగరటం ఖాయమని మళ్లీ ఆ సెంటిమెంట్ రిపీట్ కాబోతుందని జోస్యం చెప్పారు. ఇక్కడ దానం నాగేందర్ గెలిస్తే కేంద్రంలో మంత్రి పదవి ఇప్పింటే బాధ్యత తనదని అన్నారు. ఐదేళ్లు కేంద్రమంత్రిగా ఉన్న సిట్టింగ్ ఎంపీ కిషన్ రెడ్డి సికింద్రాబాద్‌కు ఏం చేశారని ప్రశ్నించారు. జంట నగరాలు వరదలతో మునిగితే కిషన్ రెడ్డి ఏమైనా చేశారా ? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ మంచోడే కానీ ఆయన పరువు తీయడానికే ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఆయన్ను పోటీలో నిలబెట్టారన్నారు. పద్మారావు గౌడ్ నామినేషన్ కార్యక్రమంలో పట్టుమని 10 మంది కూడా లేరని ఎద్దేవా చేశారు. ఆ కార్యక్రమానికి కేసీఆర్, కేటీఆర్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. పద్మారావును ఓడించి కిషన్ రెడ్డిని గెలిపించేందుకు కేసీఆర్ ప్లాన్ చేశారని ఆరోపించారు. సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీ మురికిలో వేసినట్లేనని ఎద్దేవా చేశారు. కాగా, 2004,2009లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున అంజన్ కుమార్ యాదవ్ ఎంపీగా విజయం సాధించారు. ఆ పదేళ్లు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉంది.

ఇక 2014లో బీజేపీ అభ్యర్థిగా బండారు దత్తాత్రేయ, 2019లో కిషన్ రెడ్డి ఎంపీలుగా గెలిచారు. ఈ పదేళ్లు బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. ఇలా ఇక్కడ గెలిచిన పార్టీ కేంద్రంలో అధికారంలో వస్తుందనే సెంటిమెంట్ ఉంది.

## బలరాం నాయక్ కి మా సంపూర్ణ మద్దతు

### – తక్కాలపల్లి శ్రీనివాస్ రావు




**ములుగు( ప్రశ్న న్యూస్)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ తక్కలపల్లీ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.దేశంలో ఇండియా కూటమి విజయం తధ్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారథి, జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ సారథి, డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల కోఆర్డినేటర్ జూలకంటి సీతారాం రెడ్డి, షేక్ రియాజ్ అన్సారీ,సీపీఐ నాయకులు పెరుగు కుమార్, మల్లు సుధాకర్ రెడ్డి,కట్టెబోయిన శ్రీనివాస్ ,కట్లోజు పాండురంగ చారి, మారిపెల్లి వెంకన్న,చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి చేరుకున్న మెదక్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి

**జిల్లా రిటర్నింగ్ అధికారి/ కలెక్టర్ రాహుల్ రాజ్.** మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )బుధవారం మెదక్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి జిల్లాకు చేరుకున్నారు .ఆయనకు కలెక్టర్ రాహుల్ రాజ్ కలెక్టర్ కార్యాలయ వసతి సముదాయం సూట్ నం1లో పుష్ప గుచ్చం అందచేసి స్వాగతం పలికారు.సాధారణ పరిశీలకులు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం యొక్క ఎన్నికల సరళిని పరిశీలిస్తారని కలెక్టర్ తెలిపారు . ఎన్నికల పర్యవేక్షణ పరిశీలిస్తారని తెలిపారు. సాధారణ పరిశీలకులు ఎన్నికలు ముగిసేవరకు ,జిల్లాలో అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఉన్నరు.

## మే డే గోడపత్రికను విడుదల చేసిన కార్మిక నాయకులు



**కొత్తూరు (ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే స్ఫూర్తితో కార్మిక పోరాటాలు నిర్వహించాలని, కోల్పోయిన ప్రతి కార్మిక చట్టాలను నిలబెట్టుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం కొత్తూరు మండల పరిధిలోని నాట్కో ఫార్మా ముందు గోడపత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8 గంటల పని దినాల కోసం పోరాడి సాధించుకున్నామని, చట్టం చేయించుకున్నామని అటువంటి ఎనిమిది గంటల పని దినాలను నేటి పారిశ్రామికవేత్తలు ఆ చట్టాన్ని తుంగలో తొక్కి 10నుండి14 గంటలు కార్మికులతో పని చేయించుకోవడం దుర్మార్గమని ఆయన విమర్శించారు.స్వాతంత్రం రాకముందే పోరాడి సాధించుకున్న కనీస వేతనాల చట్టం, బోనస్ చట్టం,ఈఎస్ఐ చట్టం సంఘం పెట్టుకునే చట్టం సమ్మె చేసే హక్కు వీటన్నిటిని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికుల బ్రతుకులను నాశనం చేసిందని, కార్మికుల జీవితాలను విచ్ఛిన్నం చేసిన ఘనత నరేంద్ర మోడీదని ఆయన విమర్శించారు. కార్మిక చట్టాలను విస్మరిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యాలకు రానున్న మే డే తో మరొకసారి గుర్తు చేస్తామని హెచ్చరించారు. కార్మికుల శ్రమను దోపిడీ చేసి, అనగదొక్కాలని చూస్తే సహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల కార్యదర్శి ఎండి షకిల్, నందిగామ మండల కార్యదర్శి గడ్డం జంగయ్య,ఏఐటియుసి మండల కార్యదర్శి మహమ్మద్, వెంకటేష్, ఎల్లయ్య, శ్రీను, జంగయ్య తదితరులు పాల్గొన్నారు

## మావోయిస్టు నేత సిరిపెల్లి సుధాకర్ అలియాస్ శంకరన్న కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క



**ములుగు (ప్రశ్న న్యూస్)** ఇటీవల ఛత్తీస్ఘడ్ రాష్ట్రం.కాంకేడ్ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలం చల్లగరిగ గ్రామానికి చెందిన మావోయిస్టు నేత సిరిపెల్లి సుధాకర్ అలియాస్ శంకరన్న కుటుంబాన్ని బుధవారం పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో జిల్లాకు 28 వ ర్యాంక్

### సెకండ్ ఇయర్ లో 31 వ ర్యాంక్

### డీఐఈఓ సత్యనారాయణ



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )**ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 28వ ర్యాంక్ వచ్చిందని డీఐఈఓ సత్యనారాయణ బుధవారం తెలిపారు. సెకండ్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 31 వచ్చిందని వెల్లడించారు. పత్రిక ప్రకటన జిల్లాలో ఈ సంవత్సరము 28.02.2024 నుండి 14 .03. 2024ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు కొనసాగాయి . మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 5905గాను2786 విద్యార్థులు ఉతీర్ణులయ్యారు శాతం 47.18% గా నమోదైంది రాష్ట్రము లో 28వ స్థానములో నమోదైంది. ఒకేషనల్ విభాగంలో 602 గాను 405 మంది విద్యార్థులు ఉతీర్ణులయ్యారు శాతం 57 . 28%గా నమోదైంది. రాష్ట్రము లో2వ స్థానములో నమోదైంది. మరియు రెండవ సంవత్సరపరీక్షలలో జనరల్ విభాగం లో 5295గాను3044 మంది విద్యార్థులు ఉతీర్ణులయ్యారు శాతం 57 . 49%గా నమోదైంది రాష్ట్రము లో 31వ స్థానములో నమోదైంది. ఒకేషనల్ విభాగంలో 528 గాను 383 మంది విద్యార్థులు ఉతీర్ణులయ్యారు శాతం 72.54%గా నమోదైంది. రాష్ట్రము లో 6వ స్థానములో నమోదైంది.

## ఓక్లాండ్ మిరాకిల్స్ ది స్కూల్ ప్రారంభించిన మేయర్



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి క్రాంతి నగర్ రోడ్ నెం.2 లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓక్లాండ్ మిరాకిల్స్ ది స్కూల్‌ను బుధవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ స్కూల్ యాజమాన్యం సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేయర్‌ను, కార్పొరేటర్‌లను, నాయకులను పాఠశాల యాజమాన్యం శాలువాలతో సన్మానించారు. అంతేకాకుండా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అతిథులుగా పి. చంద్రమౌళేశ్వర్ రావు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ పి. శివ రాజకుమారి, కొరువు మౌనిక శివ, లలిత రామేశ్వరిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, ఆవుల జగదీష్ యాదవ్, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అడివి జంతువుల వేటలో అమాయక ప్రజల మృత్యువు ఘోష.



**మంథని( ప్రశ్న న్యూస్)** మారుమూల ప్రాంతమైన మంథని %న%రెవిన్యూ డివిజన్ పరిధిలోని మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో నివసించే జెట్టి కృష్ణ 35 వయసు కులం ముదిరాజ్ అదే గ్రామానికి చెందిన తోట మల్లయ్య అనే రైతు అడివి జంతువుల వలన చేతికందే పంటపొలాన్ని పాడుచేస్తున్నాయ అని జెట్టికృష్ణను తీసుకొని వెళ్ళాడు . ఆ కరెంట్ తీగను గ్రయించకుండా జెట్టి కృష్ణ తాకి అక్కడికక్కడే మృత్యువు కబలించింది. ఈ ప్రమాదానికి బాద్యులు ఎవరు అని మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సమగ్ర దర్యాప్తు చేపట్టి చట్టప్రకారం చర్యలు తీసుకొని, తగిన న్యాయం చేయగలరని మృతుని భార్య మంథని %వా.×% కి తెలియజేయ నైనది. అసలు దోసెవెవరో కేసు దర్యాప్తు పూర్తి చేసి అతని భార్యకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు

# నేడు నామినేషన్ వేయనున్న ఏపీ సీఎం జగన్



అమరావతి(ప్రశ్న న్యూస్) ఏపీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రేపు ఏప్రిల్ 25 తన సొంత నియోజక వర్గం పులివెందులలో నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ కు ముందు సీఎం జగన్ పులివెందులలో ఏర్పాటు చేసిన సభకు హాజ రవుతారు. అనంతరం పులివెందుల వైఎస్సార్ సెక్రటేరియట్ కాంప్లెక్స్ లోని ఆర్వో కార్యా లయంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు.

# ఇంటర్ ఒకేషనల్ పరీక్షల్లో టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన సానియా

**- విద్యార్థినిని అభినందించిన కళాశాల యాజమాన్యం**



**వనపర్తి (ప్రశ్న న్యూస్)** ఇంటర్మీడియట్ ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో సానియా అనే విద్యార్థిని టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. బుధవారం ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థినిలు కళాశాలతో పాటు టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించి విజయదుందుబీ మోగించారు. ద్వితీయ సంవత్సరంలో సానియా అనే విద్యార్థిని 1000/960 మార్కులు సాధించి కళాశాల తోపాటు వనపర్తి టౌన్ ఫస్ట్ విజేతగా నిలిచింది. సుష్మా అనే విద్యార్థిని 1000/938 మార్కులు సాధించి కళాశాల రెండవ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభు లింగం, యాజమాన్య సభ్యులు ఎండి.చాంద్ పాషా, రాంరెడ్డి, పార్వతి లు విద్యార్థినిలను అభినందించారు. భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థినికి పలువురు అభినందనలు తెలిపారు

# దానం నామినేషన్ లో భారీ ర్యాలీ



**తార్నాక (ప్రశ్న న్యూస్)** దానం నాగేందర్ ఎంపీగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా లాలాపేట్ లో తీసిన ర్యాలీలో నేతికర్ సురేష్ లాల్, ప్రవీణ్ లాల్, జగదీష్ సాయి, యాదగిరి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత తేలికైన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను రూపొందించిన డీఆర్‌డీవో

**హైదరాబాద్ :** డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) అత్యంత తేలికైన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను అభివృద్ధి చేసింది. ఈ బుల్లెట్ ప్రూఫ్ జాకెట్.. యూనిట్ హైయెస్ట్ థ్రెట్ లెవెల్-6లోనూ రక్షణ కల్పిస్తుంది. తాము దేశంలోనే అత్యంత తేలికైన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను విజయవంతంగా అభివృద్ధి చేశామని డీఆర్‌డీవో ఒక అధికారిక ప్రకటనలో పేర్కొంది.ఈ జాకెట్ కొత్త డిజైన్‌తో రూపొందించబడిందని, దీని తయారీలో ప్రత్యేక మెటీరియల్‌ను ఉపయోగించడంతో పాటు, కొత్త పద్ధతిని అనుసరించినట్టు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'డీఆర్‌డీవోకు చెందిన డిఫెన్స్ మెటీరియల్స్ అండ్ స్టోర్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (ఆటూఖీఆఇ) ? కాన్పూర్' మందుగుండు సామగ్రి నుంచి రక్షణ కోసం దేశంలోనే అత్యంత తేలికైన బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను అభివృద్ధి చేసింది. ఇటీవలే ఈ జాకెట్‌ను విజయంతంగా పరీక్షించామని రక్షణ శాఖ పేర్కొంది.ఈ జాకెట్‌కు ఉన్న ఫ్రంట్ హార్డ్ ఆర్మర్ ప్యానెల్ (ఊంఖ) పలు హిట్ (ఆరు షాట్‌లు) లను ఎదుర్కొంది. సమర్థవంతంగా రూపొందించిన ఫ్రంట్ హార్డ్ ఆర్మర్ ప్యానెల్ పాలిమర్‌ను మోనోలిథిక్ సిరామిక్ ప్లేట్‌తో తయారు చేశారు. ఇది ఆపరేషన్ సమయంలో సామర్థ్యాన్ని, సౌకర్యాన్ని పెంచుతుంది. ఈ బుల్లెట్ ప్రూఫ్ జాకెట్‌ను విజయవంతంగా అభివృద్ధి చేసినందుకు రక్షణ శాఖ ఆర్‌అండ్ డీ సెక్రెటరీ, డీఆర్‌డీవో చైర్మన్.. ఆటూఖీఆఇని అభినందించారు.

# నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**- అదనపు కలెక్టర్ పి.రాంబాబు**



**జగిత్యాల** నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. బుధవారం రోజున మెట్పల్లి,మల్లాపూర్ ,ఇబ్రహింపట్నం మండలాల్లోని రామారావు పల్లె,పెద్దాపూర్ ,ముత్యం పేట,గోదూర్ ,ఇబ్రహింపట్నం,అమ్మక్కపేట గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరి నీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. ఆయన వెంట డీటీసీఎస్ ఉమాపతి ,తహసిల్దార్ లు తదితరులు ఉన్నారు.

# మేడేకు అన్ని వర్గాలు బంద్ పాటించాలి

**- అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు ఏఐటీయూసీ నేతల వినతి**



**జగిత్యాల :** కార్మిక దినోత్సవం పురస్కరించుకుని "మే" డే నాడు అన్ని వర్గాలు బంద్ పాటించేలా చూడాలని ఏఐటీయూసీ నాయకులు వెన్న సురేష్,కిరణ్ కుమార్,కోరుకంటి శ్రీనివాస్, ఎండి అథిక్ లు అధికారులను కోరారు. బుధవారం ఈ మేరకు కార్మికశాఖ సహాయ కమిషనర్ కు నాయకులు వినతిపత్రం అందజేశారు.మే1న పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, దుకాణాలుఅలాగే కార్మికులు పనిచేసే ప్రాంతాలు మూసి ఉండేలా కార్మికశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. నిబంధనలు ఉల్లంగించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# కేసీఆర్ బస్సును ఆపిన రైతులు

**నల్గొండ** నల్గొండ మండలం ఆర్జాలబాయి రైతన్నలు కేసీఆర్ బస్సును ఆపి తమ గోడు వినిపించారు. ఐకేపీ సెంటర్ కాంచి గన్నీ బ్యాగుల ప్రదర్శన చేసారు. ఇరువై రోజులనుంచి కల్లాల్లో ఓడ్లుపోసుకొని కూసున్నామని ధాన్యం కొంటలేరని ఆవేదన చెందారు. కరెంటు లేదని రైతు బతుకు అంతా ఆగమైందని కేసీఆర్ కు ఫిర్యాదు చేసారు. రున్నప్పుడు నది ఎండాకాలం లకుడా నీళ్లు మతల్లు దునికేవి.. మీరు ఉన్నప్పుడే అప్పుడే మంచిగుండే సార్ ?మల్లా మీ పాలనే రావాల"ని నినాదాలు చేసారు. రైతు బంధు లేదు.. 500 బోనస్ అన్నరు అది బోగస్ అయింది.. మేము పండించి కల్లంల పోసిన ధాన్యాన్ని కొంటలేరు.. ఇగ బోనస్ ఏమిస్తారు సార్"".. కాంగ్రెస్ పాలన అంత బోగస్ పాలన అయ్యింది." అని గోడువెళ్లబోసుకున్నారు. "పోరాడి సాధించుకుందాం నీళ్లు కరెంటు మల్లా తెచ్చుకుందాం పోరాటానికి సిద్ధంగా ఉండండి" అని కేసీఆర్ పిలుపునిచ్చారు. అంతకుముందు అన్నెపర్తి దగ్గర కేసీఆర్ ను ఆపిన రైతులు ఇదే తరహాలో తమ గోడు వెల్లబోసుకున్నారు.

# కుటుంబ సభ్యుల దీవెనల మధ్య జాతీయ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన గోకుల కృష్ణారెడ్డి

**నంద్యాల** ఈరోజు తనకు ఎంతో గొప్పదినమని ఒక నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుంచి అసెంబ్లీకి పోటీ చేయడం గర్వంగా ఉందని నంద్యాల కాంగ్రెస్ పార్టీ కృష్ణారెడ్డి తెలిపారు.గురువారం నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోకుల కృష్ణారెడ్డి నామినేషన్ వేసేందుకు తన నివాసం గ్రామమైన భీమవరం నుండి బయలుదేరారు. కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా విజయం సిద్ధించాలని కోరుతూ ఆశీర్వదించారు. సాదాసీదాగా, ఎలాంటి ఆర్భాటం లేకుండా గోకుల్ కృష్ణారెడ్డి నామినేషన్ వేసే ముందు తనకిష్టత ఆంజనేయ స్వామి దేవాలయము, మహానందీశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదాలు పొందారు. అనంతరం నంద్యాల జిల్లా ఎమ్మార్వో కార్యాలయం ప్రాంగణంలో అసెంబ్లీ ఎన్నికల కోసం సంబంధించిన రిటర్నింగ్ అధికారి రాహుల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను సమర్పించారు. అనంతరం గోకుల కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈరోజు మొట్టమొదటిసారిగా జాతీయ పార్టీ కాంగ్రెస్ తరపున నామినేషన్ వేయటం ఎంతో సంతోషంగా గర్వంగా ఉందన్నారు. నాకు ఇష్టమైన పార్టీ అని, వారి కుటుంబ సభ్యులకు కూడా ఇష్టమైన పార్టీ అని తెలిపారు. చిన్నప్పటినుండి కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసి ఇదే పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం మరువలేని సంఘటనని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తతరపున తన కుటుంబ సభ్యులు ఎన్నో గొప్ప పదవులు అలంకరించి ప్రజలకు సేవ చేశారని తెలిపారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించి నేషనల్ పార్టీకి ఓటు వేయాలని, డబ్బులతో ప్రజలను కొంటామని వచ్చే నాయకులకు తమ విలువైన ఓటుతో బుద్ధి చెప్పి ఇంద్రమ్మ రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని కోరారు.

# ఆగివున్న లారీని ఢీకొన్నకారు

**- ముగ్గురు మృతి**



**నెల్లూరు** కావలి గౌరవరం టోల్ ప్లాజా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీ ని కారువెనకనుంచి ఢీకొట్టింది. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెదారు. మరొకరి ఒకరి పరిస్థితి విషమంగా వుంది. ఘటనలో డ్రైవర్ కు స్వల్ప గాయాలుఅయ్యాయి. క్షతగాత్రులను కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు.చెన్నై నుండి లక్నో కి ఏసీ లతో వెళ్తున్న కంటైనర్ లారీ.. చెన్నై నుండి ఏలూరుకు వెళుతున్న స్విఫ్ట్ కారు అతివేగంగా ఢీకొట్టడంతో ఘటన జరిగింది. లారీ కింద ఇరుక్కున్న కారు ను క్రేన్ సహాయంతో బయటకు లాగానే డీఎస్పీ వెంకటరమణ ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# కాళీయమర్దనాలంకారంలో శ్రీకోదండరామస్వామి కటాక్షం





**తిరుపతి** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన బుధవారం ఉదయం కాళీయమర్దనాలంకారంలో స్వామివారు భక్తులను కటాక్షించారు.ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు స్వామివారి వాహన సేవ వైభవంగా జరిగింది. భజన బృందాలు భజనలు, కోలాటాలు ఆడుతుండగా స్వామివారు పురవీధుల్లో విహరించారు. వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటలకు స్నపన తిరు మంజనం వేడుకగా ప్రారంభమైంది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనంతో శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు విశేషంగా అభిషేకం చేశారు.రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు దర్శనం ఇవ్వనున్నారు

# అన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా అబ్దుల్ సత్తార్ నామినేషన్.



**కర్నూలు** కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం నుండి అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. కర్నూలు కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి. సృజనకు కు ఆయన రెండు సెట్ల నామినేషన్ పత్రాలను సమర్పించారు.అత్యంత నిరాడంబరంగా అబ్దుల్ సత్తార్ తన నామినేషన్ను దాఖలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బిజెపికి తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపి, తెలుగుదేశం పార్టీలను కర్నూలు పార్లమెంటు ప్రజలు చిత్తుగా ఓడించి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కర్నూలుజిల్లా ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి ,ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలుజిల్లాకు పరిశ్రమలు తెప్పించి ,నిరుద్యోగులకు, కార్మికులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని చెప్పారు. పేద బడుగు, బలహీన వర్గాలు, రోడ్డు సైడ్ వ్యాపారస్తులకు మునిసిపల్ రుసుమును రద్దు చేస్తానన్నారు. ఆక్రమణకు గురైన వక్ఫ్ భూములను పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు .కర్నూలు ప్రజల కు శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని అబ్దుల్ సత్తార్ చెప్పారు. వైఎస్ఆర్సిపి నాయకులు కేంద్రంలోని బిజెపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్ఆర్సి, సిఎ ఏ బిల్లులకు మద్దతు ఇస్తూ, వక్ఫ్ బోర్డు రద్దుకు , త్రిపుల్ తలాక్ రద్దు బిల్లు,ముస్లిం వ్యతిరేక చట్టాలన్నింటికీ పార్లమెంటులో బిజెపి ప్రవేశపెట్టిన బిల్లులకు మద్దతు ఇచ్చి ,ముస్లింలకు తీరని ద్రోహం చేసి బిజెపికి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకుని ముస్లింలకు ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లను బిజెపి రద్దు చేస్తానన్నా పల్లెత్తు మాట మాట్లాడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టిన టిడిపి, వైసిపిలు బిజెపితో స్వలాభం కోసం జట్టు కట్టి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కూడా కర్నూలు జిల్లాలో అధిక జనాభా ఉన్న ముస్లింలకు టికెట్లు ఇవ్వకుండా అన్యాయం చేసిందని విమర్శించారు. ముస్లిం సోదరులందరూ ఈ పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా ,నిధులు ఇవ్వకుండా అన్యాయం చేసిన బిజెపికి ,దానికి కుడి, ఎడమ భుజాలుగా వ్యవహరిస్తున్న టిడిపి, వైసిపి పార్టీల అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పి ,ఓడించి ,అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కర్నూలు ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు . పాతికేళ్లుగా సీనియర్ జర్నలిస్టుగా, విద్యార్థి నాయకుడిగా , ముస్లిం మైనారిటీ నాయకుడిగా ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ప్రజల కోసం అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన తన లాంటి యువతకు ప్రజలందరూ ఒక అవకాశం ఇచ్చి ఈ ఎన్నికల్లో ఎంపీ గా గెలిపించాలని అబ్దుల్ సత్తార్ పిలుపునిచ్చారు.తన గెలుపు కర్నూలు ప్రజలందరికి గెలుపు అవుతుందని అబ్దుల్ సత్తార్ స్పష్టం చేశారు.

# దేశంలో అల్లర్లు చెలరేగితే అందుకు ప్రధాని బాధ్యత వహించాలి

**ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ**



**హైదరాబాద్ :** ;ప్రధాని నరేంద్ర మోదీ ముస్లింలపై విద్వేష ప్రచారం సాగిస్తున్నారని ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. మోదీ వ్యాఖ్యలతో దేశంలో అల్లర్లు చెలరేగితే అందుకు ప్రధాని బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ప్రధాని తరచూ మోదీ గ్యారంటీ అంటున్నారని, మోదీ గ్యారంటీ అంటే ముస్లింలపై విద్వేషం వెదజల్లడమేనని ఓవైసీ పేర్కొన్నారు. 2002 నుంచి మోదీ ఇలాగే వ్యవహరిస్తున్నారని ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఓవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. 17 కోట్ల మంది ముస్లిం జనాభాతో దేశంలో అత్యధిక మైనారిటీ కమ్యూనిటీగా ముస్లింలు ఉన్నారని ఆయన గుర్తుచేశారు.దేశంలో 140 కోట్ల మందికి మోదీ ప్రధాన మంత్రని..ముస్లింల మనోభావాలను ఇలా గాయపరచడం ప్రధాని స్థాయి వ్యక్తికి తగదని అన్నారు. దేశంలో రేపు అల్లర్లు చెలరేగితే అందుకు నరేంద్ర మోదీ బాధ్యత వహించాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ సంపదను అధిక సంతానం కలిగిన వారికి పంచేస్తారని మోదీ ఇటీవల పేర్కొన్న నేపథ్యంలో ఓవైసీ ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో ఆస్తుల పున:పంపిణీ గురించి ప్రస్తావించిందని, దేశంలో వనరులపై తొలి హక్కు ముస్లింలదేనని గతంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ అన్నారని ప్రధాని మోదీ ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన ఓ ర్యాలీలో చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అయితే కాంగ్రెస్ ప్రధాని వ్యాఖ్యలను తోసిపుచ్చింది. పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎక్కడైనా హిందూ, ముస్లిం అనే పదం రాసి ఉందనే విషయం ప్రధాని మోదీ చూపించాలని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ప్రధాని మోదీకి సవాల్ విసిరారు.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, గురువారం 25, ఏప్రిల్ 2024

## సింగరేణి కార్మికులపై యాజమాన్యం కక్ష సాధింపు మానుకోవాలి

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**రామగుండం** రామగుండం ప్రాంతంలో అభివృద్ధి పేరిట సింగరేణి కార్మికులను యాజమాన్యం వేధిస్తుందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంటు పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. గోదావరిఖని ప్రాంతంలో సింగరేణి క్వాటర్లు కోల్పోతున్న సింగరేణి కార్మికుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. రామగుండం ప్రాంతంలో అభివృద్ధి పేరిట గత 30 ఏళ్లుగా నివాసం ఉంటున్న సింగరేణి కార్మికులకు సంబంధించిన క్వార్టర్లను యాజమాన్యం కూల్చివేయడం సరికాదని అన్నారు. కార్మికులకు ఎలాంటి సదుపాయాలు లేని క్వార్టర్లను కేటాయిస్తున్నారని, వెంటనే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం స్పందించకుంటే సింగరేణి కార్మికుల పక్షాన తాము పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# గన్ మిస్ ఫైర్

**- సీఆర్పీఎఫ్ అధికారి మృతి**

**భద్రాద్రి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని పూసుకుప్ప గ్రామంలోనీ సిఆర్పిఎఫ్ క్యాంపులో మిస్ ఫైర్ జరిగి అధికారి మృతి చెందారు. పూసుకుప్ప సిఆర్పిఎఫ్ 81 బెటాలియన్ క్యాంపులో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శేషగిరి కి మిస్ ఫైర్ జరిగి చాతిలోకి బుల్లెట్ వెళ్ల డంతో చికిత్స నిమిత్తం హుటాహుటిన భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికి ఆయనమృతిచెందడంజరిగింది. ఈ సంఘటనతో సహచరుల్లో విషాద ఛాయలు అలముకున్నాయి.

## బద్వేలు అసెంబ్లీ ఎమ్మెల్యే స్థానానికి కూటమి అభ్యర్థిగా బొజ్జ రోశయ్య నామినేషన్ దాఖలు




**బద్వేలు** బద్వేలు అసెంబ్లీ ఎమ్మెల్యే స్థానానికి కూటమి అభ్యర్థిగా బొజ్జ రోశయ్య ( బిజెపి ) బుధవారం నామినేషన్ దాఖలు చేశారు ఆయన బద్వేలు ఎన్నికల అధికారి ఆకుల వెంకటరమణకు నామినేషన్ పత్రాలు అందజేశారు ఆయన వెంట తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ కుమార్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి బద్వేలు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంతు మైనార్టీ నాయకుడు ఉన్నారు

## సంక్షేమ పథకాలు పాలన సాగాలంటే మరోసారి జగన్ సీఎం కావాలి

### మన గుర్తు ఫ్యాన్...

**ఎమ్మిగనూరు :** పట్టణంలో 15వ వార్డు లో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రేణుక ఆదేశాల మేరకు కొండాపూర్ ఇసాక్ గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి గడిచిన ఈ ఐదేళ్ల వైఎస్ జగన్ అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి... ప్రతి కుటుంబానికి జగన్ పాలనలో లబ్ధి చేకూరిందని అన్నారు. ఒకవైపు పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు రాష్ట్ర అభివృద్ధికి జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని ఎమ్మెల్యే అభ్యర్థి అయిన బుట్ట రేణుకమ్మ గారికి, ఎంపీ అభ్యర్థి అయిన బి వై రామయ్య కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డ్ ×కౌన్సిలర్ కొండపురి ఇసాక్ 15 వ వార్డ్ యూత్ నాయకులు వార్డ్ ఇన్చార్జులు మరియు బూత్ కన్వీర్లు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్ ఫెయిలయిన విద్యార్థిని ఆత్మహత్య

**మంచిర్యాల** మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలో ఫెయిల్ కావడంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. దోరగారి పల్లే లో తేజశ్విని ఉరివేసుకోని అత్మహత్య చేసుకుంది. ఇంటర్ పెయిలైనందుకు మనస్థాపం చెంది అత్మహత్యకు పాల్పడింది. మృతదేహాన్ని పోస్టుమార్టమ్ కోసం మంచిర్యాల అసుపత్రికి తరలించారు.

## అశేష జన సంద్రోహం నడుమవైకాపా అభ్యర్దుల నామినేషన్

**నందికొట్కూరు** బుధవారం నాడు నందికొట్కూరు బ్రహ్మంగారి మఠం నుండి భారీ జన సందోహం మధ్య ర్యాలీగా పాత బస్టాండ్ పటేల్ సెంటర్ వరకు వైకాపా భారీ ర్యాలీ కొనసాగింది. శాప్ చైర్మన్ బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దార సుధీర్ ఇతర నేతలు ర్యాలీలో పాల్గొన్నారు. తరువాత అభ్యర్దులు నామినేషన్ దాఖలు చేసారు. సిద్దార్ద్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి ఇంత భారీగా జన సందోహం తరలివచ్చినందుకు వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. మరి ముఖ్యంగా రాబోయే రోజులు చాలా కీలకమైనవి ప్రతి ఒక్క నాయకుడు గ్రామాలలో జగనన్న చేసిన అభివృద్ధి. సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేయాలని తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు కోరారు. నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు మండల స్థాయి నాయకులు.కార్యకర్తలు, అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాదాలని అన్నారు.

## డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి నామినేషన్



**డోన్** డోన్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి నామినేషన్ వేశారు, స్థానిక టిడిపి కార్యాలయం లో సర్వ మత లతో ప్రార్ధన చేసుకొని ర్యాలీ గ బయలు దేరి డోన్ ఆర్ డి ఓ కార్యాలయం లో బి మహేశ్వర రెడ్డి నామినేషన్ ను అందజేశారు,

ఈ కార్యక్రమం లో ఎంపీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి, కోట్ల సుజాతమ్మ, మన్నే సుబ్బారెడ్డి,కే ఈ జయన్న,లక్ష్మి రెడ్డి,కొత్రికే ఫణిరాజ్,శ్రీనివాస్ భట్టు, ఆలా మోహన్ రెడ్డి, తదితరులు టీడీపీ నాయకులు పాల్గొన్నారు

## గురురాజాలో ఘనంగాఎస్. ఎస్. సి విద్యార్థులకు అభినందన సత్కారం



**నంద్యాల** నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందుగల శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఎస్ఎస్సి 2023..24 విద్యా సంవత్సరంలో అత్యద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించినట్లుగా స్కూల్ డైరెక్టర్ పి . షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ బహుమతి ప్రధానోత్సవానికి గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పి దస్త గిరిరెడ్డి విచ్చేసి.. ఎస్ఎస్సి 2023..24 ఫలితాలలో జి. జోషిత 594, ఎం. హర్షిత 594 ,డి .పల్లవి 593, ఎం. రష్మీ 593 , కే. నాగ కుమారి 592, ఎం. సుశాంత్ 590 ఇలా వరుసగా 575 నుంచి 594 మార్కులను సాధించిన 31 మంది విద్యార్థులకు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ 500 నుంచి 594 మార్కులు 214 మంది విద్యార్థులు, సాధించారు. ప్రతి ఇద్దరిలో ఒకరు 500 మార్కులు సాధించారు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు జ్ఞాపికను అందజేసి వారి విజయాలను ప్రశంసించారు. ఇదే రీతిలో భవిష్యత్తులో చక్కని ప్రతిభను కనబరుస్తూ ,అద్భుతమైన విజయాలను సాధిస్తూ ,తల్లిదండ్రుల ఆశయాలను, మీ కలలను సాకారం చేసుకోవాలని విద్యార్థులకు సందేశాన్ని అందిస్తూ వారి విజయాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నామినేషనా లేక విజయోత్సవమా..!



**సి. బెలగల్** కొడుమూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు డి.విష్ణువర్ధన్ రెడ్డి అదేశానుసారంలో సి.బెలగల్ మండల వ్యాప్తంగా దాదాపు 200 కార్లలలో వేలాది మంది తెలుగు దేశం పార్టీ మండల సీనియర్ నాయకుల కార్యా కర్తలు బయలు దేరారు. విష్ణు వర్ధన్ రెడ్డి నేతృత్వంలో అశేష జన సంద్రం నడుమ,ప్రజల ఆశీర్వాదమే అండగా ఈరోజు కర్నూల్ ఆర్డీఓ కార్యాలయంలో కొడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు కొడుమూరు నియోజకవర్గ టీడీపీ,జనసేన,బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి గారు.

మొదటగా వేలాది మంది కార్యకర్తలతో కలిసి విష్ణువర్ధన్ రెడ్డి గారి నివాసం నుంచి డప్పు, వాయిద్యాలతో భారీ ర్యాలీతో కర్నూల్ ప్రతిధ్వనించేల ప్రధాన మార్గం గుండా కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి తరలివచ్చిన తెలుగుదేశం,జనసేన,బీజేపీ, విష్ణుసేన నాయకులు,కార్యకర్తలు,అభిమానులకు మరియు మీడియా మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సి. బెలగల్ మండల సీనియర్ నాయకులు డాక్టర్ చిన్న తిమ్మప్ప,అమర్నాథ్,గోవిందు గౌడ్,ఈరన్న గౌడ్, పౌలు, టీడీపి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## వైకాపా ర్యాలీలో ఇల్లు దగ్ధం

**అవనిగడ్డ** కృష్ణాజిల్లా అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ నామినేషన్ ర్యాలీలో అపశృతి జరిగింది. ర్యాలీలో వినియోగించిన బాణాసంచా నిప్పురవ్వలు ఎగసిపడి అవనిగడ్డలో ఇల్లు దగ్ధం అయింది. ఇల్లు తెలుగుదేశం పార్టీ నేత యాసం వెంకటేశ్వరరావుది. వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి యాసం శ్రీనివాసరావు ఇంటి స్థలం విషయంలో వివాదాలు కొనసాగుతున్నాయని సమాచారం. అధికారుల ప్రోద్బలంతో పలుమార్లు ఆ స్థలాన్ని ఖాళీ చేయించే ప్రయత్నం వైసీపీ నేతలు చేసారు. వత్తిడి తట్టుకోలేక రెండు నెలలంక్రితం శ్రీనివాసరావు చెందారు. అధికార పార్టీ నామినేషన్ ర్యాలీలో ఇల్లు దగ్ధం కావడంతో పలు అనుమనాలు వెల్లువెత్తుతున్నాయి

## నర్సాపురం లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థిగా బి.ఆర్.కె.నాయుడు



నరసాపురం లోక్ సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గా కోనసీమ ముద్దుబిడ్డ కొర్లపాటి బ్రహ్మానందరావు నాయుడు ను సోనియాగాంధీ ఎంపిక చేశారు. ఎ.ఐ.సి.సి లో గత మూడన్నర దశాబ్దాలుగా వివిధ హోదాల్లో ఆయన పని చేసారు. అమలాపురం పట్టణానికి చెందిన బిఆర్ కె నాయుడు వృక్ష శాస్త్రంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చేసి ఎం.ఫిల్ చేసారు. ఎఐసిసి ఎకనామిక్ అడ్వైజరీ విభాగం కో ఆర్డినేటర్ గా పని చేసారు. కేంద్ర పెట్రోలియం, ఓఎన్జీసీ శాఖామంత్రి బ్రహ్మదత్ ను అమలాపురం తీసుకుని వచ్చి కోనసీమ లో ఓ.ఎన్.జి.సి. కార్యక్రమాలను విస్తృతం చేసారు. ఇండియన్ టుబాకో డెవలప్ మెంట్ కౌన్సిల్ చైర్మన్ గానూ, ఇండియన్ ఫార్మ్స్ చైర్మన్ గానూ, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్ గానూ పని చేసారు రెండు రాష్ట్రాలకు పి.సి.సి. ఎన్నికల అధికారి గా పని చేసారు. అప్పటి ఎంపీ.కుసుమ కృష్ణ మూర్తితో నాటి ఎఐసిసి అధ్యక్షులు రాజీవ్ గాంధీ ను కోనసీమ తీసుకుని వచ్చి రెండు రోజులు పాటు పర్యటింప చేసారు. గత మూడున్నర దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పని చేసారు. దేశ రాజకీయాల్లో మంచి అవగాహన ఉన్న నాయుడు తొలి సారిగా లోక్ సభ ఎన్నికల్లో కాపులు అధికశాతం ఉన్న నరసాపురం లోక్ సభ నుంచి పోటీ చేయడంతో నరసాపురం లో పోటీ మంచి రసవత్తరంగా మారనుంది.

## ఆర్టీసీ కండక్టర్ బ్యాగ్ నుంచి నగదు చోరీ

**మేడ్చల్** గుర్తుతెలియని వ్యక్తులు ఆర్టీసీ బస్ కండక్టర్ బ్యాగ్ నుంచి నగదు అపహరించిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మేడ్చల్ పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(బిబ 03ళి0322) మంగళవారం సాయంత్రం 6 గంటలకు రామాయంపేట నుండి సికింద్రాబాద్ కు బయలుదేరింది. రాత్రి 8 గంటల సమయంలో దాదాపు 90 మంది ప్రయాణికులతో బస్ మేడ్చల్ చేరుకుంది. అప్పటికే బస్ కండక్టర్ సాయికుమార్ బ్యాగ్ లో 10వేల రూపాయలు కనిపించకపోవడంతో మేడ్చల్ డిపోలో బస్ ఆపి ప్రయాణికుల తనిఖీ చేయగా ఎవరి దగ్గర నగదు లభించలేదు. దీంతో డ్రైవర్ బాబు కండక్టర్ సాయికుమార్ మేడ్చల్ పోలీసుల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## నామినేషన్ దాఖలు చేసిన గణబాబు

**విశాఖ** విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి గణబాబు నామినేషన్ దాఖలు చేసారు అయనకు వేలాది మంది కార్యకర్తలు నాయకులు మద్దతు పలికారు. గణబాబు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థి గా ఈరోజు నామినేషన్ వేసాను అందరూ మరొకసారి గెలిపించాలని కోరారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ నాయకత్వం ఆంధ్ర రాష్ట్రానికి అవసరమని కొనియాడారు. కూటమి విజయం తథ్యమని గణబాబు ధీమా వ్యక్తం చేశారు...

## ఘనంగా జరిగిన శ్రీ చెన్న సోమేశ్వర స్వామి రథోత్సవం

**సి.బెళగల్** కర్నూల్ జిల్లా సి.బెలగల్ మండలంలోని క్రిష్ణ దొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ కోన వేంకటేశ్వర స్వామి రథోత్సవం మేళతాళాలతో డప్పుధరువులతో ,రంగు రంగుల బాణా సంచా పేలుస్తూ అశేష భక్త జనాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. నమో వేంకటేశ్వర నమః అంటూ జయ జయనాదాల మధ్య రథోత్సవం ముందుకు సాగింది.ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో రథోత్సవం రోజూ చుట్టూ గ్రామాల ప్రజలు ఘనంగా పండగ జరుపుకుంటారు. ఈ రథోత్సవం తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి కాకుండా తెలంగాణ , కర్ణాటక నుండి భారీగా భక్తులు వచ్చారు. ఈ రథోత్సవంలో ఏలాంటి సంఘటనలు జరగకుండా సి.బెలగల్,గూడూరు సబ్ ఇన్స్పెక్టర్ తిమ్మారెడ్డి,హానుమంతయ్య పోలిస్ సిబ్బంది పాల్గొని బందోబస్తు నిర్వహించారు.గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఎద్దుల పందాలు మరియు పొట్టేలు పందాలు జరుగుతున్నాయి. గుడి మేనేజ్మెంట్ మల్లికార్జున, రాముడు , తలారి వెంకటేష్, తలారి వెంకట రాముడు, శీను,రామాంజినేయులు,రామకృష్ణ, దస్తగిరి, వడ్డే వెంకటేష్, గొల్ల క్రిష్టన్న,గొల్ల సురేష్ మరియు తదితరుల గ్రామ పెద్దల ఆద్వర్యంలో రథోత్సవం జరిగింది

## మలక్ పేటలో ఎంఐఎం ప్రచారం

**- పాల్గొన్న ఎమ్మెల్యే బలాల**



**హైదరాబాద్** హైదరాబాద్ పార్లిమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మలక్ పేట నియోజిక వర్గం లో అక్బర్ బాగ్ డివిజన్, నల్లగొండ ఎక్స్ రోడ్, కలాడేరా, తదితర ప్రాంతాల్లో ఎంఐఎం అభ్యర్థిఅసద్ ఉద్దీన్ ఒవైసీ తరపున ఎమ్మెల్యే అహ్మద్ బాలల ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున్న ఎంఐఎంకార్యకర్తలు ప్రచారంలో పాల్గొని పతంగి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్ధించారు.

## కొడుకుకు మద్దతుకోసం సిపిఎం కార్యాలయానికి జానారెడ్డి

**నల్గోండ** తన కొడుకు.. నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలంటూ.. మాజీ సీఎల్పీ నేత సీనియర్ కాంగ్రెస్ నేత కుందూరు జానారెడ్డి నల్గొండ జిల్లా సిపిఎం పార్టీ కార్యాలయానికి వచ్చారు.

బిజెపి ప్రభుత్వనీ మరోసారి అధికారంలోకి వస్తె.. దేశంలో ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులా తయారైందని ఆయన అన్నారు. అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను ప్రభుత్వ విభాగాలను మోదీ ప్రభుత్వం కట్టడి చేస్తుందని దుయ్యబట్టారు. కేంద్రంలో ఇండియా కూటమి భాగస్వామ్యంగా ఉన్న సిపిఎం పార్టీ.. తన కుమారుడికి మద్దతు ఇయ్యాలని ఆయన కోరారు.

## ఏప్రిల్ 25 నుంచి రీవెరిఫికేషన్

**హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి. ఫస్ట్ ఇయర్ లో 60.01 మంది ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్ లో 64.19 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫలితాలలో ఈసారి కూడా బాలికలు పైచేయి సాధించారు. ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి అగ్రస్థానంలో నిలవగా, సెకండియర్ ఫలితాల్లో ములుగు జిల్లా విద్యార్థులు అత్యధికంగా ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందకూడదని విద్యాశాఖ కార్యదర్శి సూచించారు. మే 24వ తేదీ నుంచి ఇంటర్ సప్లిమెంటరీ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.

## నెల్లూరు జిల్లాలో ఘోర ప్రమాదం

**నెల్లూరు :** నెల్లూరు జిల్లా కావలి రూరల్ మండలం ముసునూరు టోల్ ప్లాజా వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లారీని ఓవర్ టేక్ చేయబోయి కారు వెనుక నుంచి ఢీకొన్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతులు ఏలూరు జిల్లా కొయ్యలగూడేనికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు ఉన్నారు. చెన్నైలో ఇమిటేషన్ గోల్డ్ కొనుగోలు చేసి తిరిగి కొయ్యలగూడెంకు వస్తుండగా తెల్లవారుజామున 3:30 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జు నుజ్జైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఖమ్మం బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా

# నామా నాగేశ్వరరావు నామినేషన్



**ఖమ్మం :** ఖమ్మం బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా నామా నాగేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి గౌతమ్ కు నామినేషన్ పత్రాలు అందించారు. మూడు సెట్ల నామినేషన్ పత్రాలను నామా నాగేశ్వరరావు దాఖలు చేశారు. నామా వెంట మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, ఎంపిలు వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, మదన్ లాల్, కొండబాల కోటేశ్వరరావు, తదితరలు ఉన్నారు.

## జనసేనలో చేరిన

# ఆరుగొలను వైసీపీ నేతలు



**తాడేపల్లిగూడెం** తాడేపల్లిగూడెం. కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామ స్వరాజ్యం సాధ్యమని కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆరుగొలను గ్రామానికి చెందిన అడపా సూరిబాబు నార్నికార్తీక్ అడప వాసు, రూరల్ మండలం అధ్యక్షుడు అడపా ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు వైసిపి నేతలు బొలిశెట్టి నివాసంలో జనసేన పార్టీలో చేరారు. వీరిని కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన పార్టీ కండువాలు వేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామ పంచాయతీ నిధులను దారిమళ్లించి పంచాయతీల్లో అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం ఎనిర్వీర్యం చేసింద ని గ్రామానికి సేవ చేద్దామన్న స్థానిక నాయకుల తీర్చుకోలేని స్థితిలో పార్టీని వీడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారు.

## డోన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యం యల్ ఏ అభ్యర్థి గా డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి నామినేషన్



**డోన్** డోన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి నామినేషన్ వేశారు, స్థానిక డోన్ ఆర్ డి ఓ కార్యాలయం లో బుధవారం కాంగ్రెస్,సీపీఎం మరియు సిపిఐ పార్టీ నాయకుల తో కూటమి అభ్యర్థి డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి ఆర్ డి ఓ మహేశ్వర రెడ్డి కు నామినేషన్ ను అందజేశారు, ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు సుంకన్న, సీపీఎం నాయకులు నక్కి శ్రీకాంత్, కోయిలకొండ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు సుబ్బు యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# వైసిపి అభ్యర్థి నామినేషన్

**నంద్యాల** నందికొట్కూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి డాక్టర్ సుధీర్ నామినేషన్ అట్టహాసంగా జరిగింది. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి దాదాపు ఆరు వేల మందికి పైగా వైసిపి అభిమానులు,సిద్ధార్థ రెడ్డి అభిమానులు భారీగా ర్యాలీలో పాల్గొన్నారు.ముందుగా నందికొట్కూరు పట్టణంలోని బ్రహ్మంగారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తో కలిసి డాక్టర్ సుధీర్ ధార ర్యాలీగా శాంతి టాకీస్ మీదుగా పటేల్ సెంటర్కు చేరుకున్నారు.పటేల్ సెంటర్లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సుధీర్ మాట్లాడుతూ నా నామినేషన్ కార్యక్రమానికి వచ్చిన ఈ జన సముద్రానికి కారణం ఒకరు జగన్మోహన్ రెడ్డి అయితే మరొకరు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అని అన్నారు.

నేను ఎప్పటికీ మీ వాడినే అని నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ వైసిపి హయాంలో జరగాల్సిన అభివృద్ధి జరిగిందని గత సభలలో పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి మాట్లాడుతున్నామని ఇప్పుడు కేవలం ప్రతిపక్షాల మీద వారు చేస్తున్న కుట్ర మీద మాత్రమే మాట్లాడుకుందాం అని అన్నారు. టిడిపి నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పై కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మారని పార్టీ లేదని విమర్శించని నాయకుడు లేడని సొంత టీడీపీ నేతలు గతంలో నానా రకాలుగా, విచిత్ర పదజాలంతో విమర్శించిన రోజులు మరిచిపోయారా, స్థానిక టిడిపి నాయకులైన గౌరు వెంకట రెడ్డి, గౌరు చరిత లను ఎన్ని రకాలుగా దూషించారో మీ అందరికీ తెలుసు అని నేను చెప్పాల్సిన పనిలేదని అన్నారు అలాంటిది ఇప్పుడు వాళ్ళందరూ కలిసి వైసిపిని విమర్శిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు డబ్బున్న సుదీర్ఘ తెచ్చి పెట్టుకున్నారని అంటున్నారని వాళ్ళలాగా సారాయి అమ్మి భూకబ్జాలు చేసి సంపాదించిన వాళ్ళని ఎదిరించాలంటే నీతిగా సంపాదించిన సుధీర్ లాంటి వ్యక్తి కావాలని అందుకనే జగన్మోహన్ రెడ్డి గారు అభ్యర్థిగా ప్రకటించడం జరిగిందని అన్నారు. ఎన్నికలకు కేవలం 20 రోజులు మాత్రమే సమయం ఉందని ఎవరు కార్యకర్తలు విశ్రమించకుండా మీ 20 రోజులు పని చేసి వైసిపి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు...

# బీసీ జనార్ధన్‌రెడ్డి నామినేషన్

**బనగానపల్లె** నంద్యాల జిల్లా బనగానపల్లె లో అభ్యర్థులుగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, టిడిపి అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి నామినేషన్ల వేశారు.ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగించాడని వైసీపీ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. చంద్రబాబు నాయకత్వం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు, ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూడా బనగానపల్లెలో వార్ వన్ సైడేనని, అద్భుతమైన మెజారిటీతో తాను విజయం సాధించబోతున్నట్లు బీసీ జనార్దన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఇంటర్ విద్యార్థిని అత్మహత్య

ఖమ్మం జిల్లా ముదిగొండల మండల కేంద్రంలో విషాదం నెలకొంది. వాకదాని వైశాలి(17) అనే ఇంటర్ పెయిలైన విద్యార్థిని బలవన్మరణం పొందింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు ఖమ్మంలోని ఓ ప్రవేటు కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతుంది.

## డీజిల్ దొంగలను పట్టుకున్న

# సైబరాబాద్ పోలీసులు

**హైదరాబాద్** కర్ణాటక నుండి డీజిల్ స్మగ్లింగ్ చేస్తున్న ముఠా ను పట్టుకుని 10 లక్షల విలువ చేసే 10800 లీటర్ల డీజిల్ మరియు 35 లక్షల విలువ చేసే 7 చిన్న డీజిల్ ట్యాంకర్లు లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.బుధవారం తెల్లవారుజామున ఎస్వోటీ మాదాపూర్ టీం, గచ్చిబౌలి పోలీసులు సంయుక్తంగా గచ్చిబౌలి పరిధి లోని వట్టినాగులపల్లి శ్రీదేవి ఇంజినీర్. కళాశాల ముందుగల ఓపెన్ ప్లాట్ ను అడ్డగా చేసుకుని కర్ణాటక నుండి అక్రమంగా తరలించిన 10 లక్షల విలువ చేసే 10800 లీటర్స్ డీజిల్ ను మరియు 7 చిన్న ట్యాంకర్ లను 7 మంది డ్రైవర్ లను పట్టుకోవడం జరిగింది.

## బీటలు వారిన కొండమీద

# పల్లెలు కదిలిన కంచు కోటల పీఠాలు

- కొండమీద పల్లెల్ల నుంచి బీసీ జనార్దన్ రెడ్డి కి మద్దతుగా టీడీపీలో చేరిక
- కొండమీద పల్లెలకు బీటలు
- బానిసత్వం వదిలి ప్రజాస్వామ్యంలోకి రమ్మని బీసీ జనార్దన్ రెడ్డి పిలుపు



**కొలిమిగుండ్ల :** బనగానపల్లె తెలుగుదేశం కార్యాలయంలో చేరికల కార్యక్రమంలో అవుకు మండలంలోని కొండమీద పల్లెల్లో ఒక్కటైనా కొండమనాయని పల్లె బీసీ జనార్దన్ రెడ్డికి మద్దతుగా టీడీపీలో చేరడం జరిగింది. టీడీపీ నాయకులు నాగిరెడ్డి, శివ రెడ్డి ఆధ్వర్యంలో రవి నాయక్, కోనేటి పెద్దన్న, నోస్సాం మోహన్, నోస్సాం రామకృష్ణ, హనుమాన్ నాయక్, శివుడు నాయక్, నాగరాజు, నారాయణ స్వామి, శంకర్, చిన్న బాల సుంకన్న, మారేడుమడుగుల శ్రీరాముల యాదవ్, రాజశేఖర్ యాదవ్, మల్లేష్ యాదవ్, నాగేంద్ర యాదవ్, హనుమ నాయక్, కోనేటి శ్రీనివాసులు, కావేటి భాస్కర్, నోస్సాం రమేష్, పెనుగొండ శ్రీను, సుబ్బయ్య, బోయ చంద్ర, బోయ సుంకన్న, బోయ దస్తగిరి, బోయ కిట్టు, బోయ రామాంజనేయులు, బోయ విష్ణు, పడమటి పెద్దన్న, కలింగిరి లింగమయ్య, కుళాయి తదితర కుటుంబాల వైసీపీ కీలక నేతలు బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు.

వారికి బీసీ జనార్దన్ రెడ్డి మరియు టీడీపీ కండువా కప్పి ఆహ్వానించారు. బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎవరో ఒక నాయకుడు చెప్తే ఆ నాయకుడి కన్నుసన్నుల్లో బ్రతికారు, మీకు స్వేచ్ఛ లేదు, స్వతంత్రం లేదు, ఈ అధిపత్యంలో, ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా ఇంకా నలిగి పోయే గ్రామాలు ఉన్నాయి అంటే అవి అవుకు మండలం లోని 3 కొండ మీద పల్లెలు, క్రింద ఉన్న 3 గ్రామాలు, ఓటు వేసే హక్కు మీకు ఉంటుంది, మీకు వేసేకునే స్వాతంత్ర కూడా కల్పించకుండా వాళ్ళకు ఇష్టం వచ్చినట్టు వారికి వేపించేవాళ్ళు, పార్టీలో చేరిన వారందరికీ ఏ కష్టం వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుంది. మీకు స్వతంత్రం రావాలి, మీరు నాయకులు అవ్వాలి, మీకు గౌరవం రావాలి, పార్టీ లో చేరిన అందరికి సముచిత స్థానం కల్పిస్తానని, ఈ 20 రోజులు సమిష్టిగా పని చేసి, ఈ సైకో పాలనకు అంతం పలికి, బనగానపల్లె గడ్డపై పసుపు జెండా ఎగరవేద్దామని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా టీడీపీ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ గత 5 ఏళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ జనార్ధన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

## భార్య, భర్తల మధ్య

# పంచాయితీ

### - జగన్ ఎంట్రీతో ఫుల్ స్టాప్

**శ్రీకాకుళం :** శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్కు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. ఇటీవల ఆయన భార్య దువ్వాడ వాణి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని సంచలన ప్రకటన చేశారు. దీంతో ఆయనకు ఇంటి పోరు తప్పేలా లేదనే ప్రచారం సాగింది. తాజాగా వైసీపీ అధిష్టానం సూచనతో ఆమె పోటీ నుంచి తప్పుకొన్నారని సమాచారం. ఈ నెల 22వ తేదీనే నామినేషన్ వేయాల్సి ఉండగా.. దువ్వాడ వాణి వెనక్కు తగ్గారు. ఇంటిపోరుపై దృష్టి పెట్టిన అధిష్టానం రంగంలోకి దిగి దువ్వాడ వాణితో మంతనాలు జరిపి బుజ్జగించినట్లు సమాచారం.కాగా, దువ్వాడ వాణిని గతేడాది మేలో టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్తగా వైసీపీ అధిష్టానం నియమించింది. అయితే, ఎన్నికలు సమీపిస్తోన్న వేళ సీఎం జగన్ రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల నియోజకవర్గ ఇంఛార్జీలను మార్చారు. ఈ క్రమంలో దువ్వాడ వాణిని మార్చి దువ్వాడ శ్రీనివాస్ కు టికెట్ కేటాయించారు. ఈ క్రమంలో ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. దువ్వాడ శ్రీనివాస్ కు పోటీగా స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేస్తానని అనుచరులతో చెప్పడంతో ఒక్కసారిగా పొలిటికల్ హీట్ నెలకొంది. ఈ క్రమంలో అధిష్టానం కలుగజేసుకుని దువ్వాడ వాణికి నచ్చచెప్పింది. దీంతో ఆమె బరిలో నుంచి తప్పుకున్నారని వైసీపీ వర్గాల సమాచారం. తాజా పరిణామాలతో టెక్కలి వైసీపీ శ్రేణుల్లో జోష్ కనిపిస్తోంది.అయితే, తనపై దువ్వాడ వాణి పోటీ చేస్తారనే ప్రకటనపై దువ్వాడ శ్రీనివాస్ స్పందించారు. 'దువ్వాడ వాణి నా భార్య.. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా నామినేషన్ వేసే, పోటీ చేసే అధికారం, హక్కు ఉంది. కాదని చెప్పే అర్హత ఎవరికీ లేదు. ఏం చేస్తాం. కలియుగ ప్రభావం. సొంత అన్నదమ్ములు, కుటుంబం తిరగబడవచ్చు.

కానీ ప్రజాస్వామ్యంలో ప్రజలే న్యాయ నిర్ణేతలు. అయితే, ఆమె నామినేషన్ వేయరనే నేను అనుకుంటున్నాను.' అని దువ్వాడ శ్రీనివాస్ పేర్కొన్నారు. తాను రాత్రికి రాత్రే రెడీమేడ్ గా తయారైన నాయకుడిని కాదని.. తనది పాతికేళ్ల రాజకీయ జీవితం అని స్పష్టం చేశారు. టెక్కలి నియోజకవర్గాన్ని వైసీపీ అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని.. టీడీపీ నాయకులు ఇక్కడ ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని నిలదీశారు. ఐదేళ్ల కాలంలో సీఎం జగన్ ఇంటింటికీ సంక్షేమం అందించడం సహా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ఈసారి టెక్కలి 25 వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.దువ్వాడ వాణి ప్రస్తుతం టెక్కలి జడ్పీటీసీ సభ్యులుగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమె టెక్కలి నుంచి జెడ్పీటీసీగా గెలుపొందారు. కాంగ్రెస్ హయాంలోనూ టెక్కలి జడ్పీటీసీ సభ్యులుగా పని చేశారు. 2004లో కాంగ్రెస్ తరఫున హరిశ్చంద్రపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా బరిలో నిలిచారు. ఆమె భర్త దువ్వాడ శ్రీనివాస్ పోటీ చేసిన ప్రతి ఎన్నికల ప్రచారంలోనూ కీలకపాత్ర పోషించారు. వాణి తండ్రి సంపతిరావు రాఘవరావు కూడా 1985, 1994, 1996 ఎన్నికల్లో హరిశ్చంద్రపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు.

# ఓటు వేయడం మన బాధ్యత

### - స్వీప్ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్‌లకు ఓటరు అవగాహన

**జగిత్యాల** ఓటు వేయడం మనందరి బాధ్యత అని...అర్హత గల ప్రతి ఒక్కరూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో తమ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా స్వీప్ అధికారులు కోరారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా ఆదేశాల మేరకు మున్సిపల్ 6వ వార్డులో బుధవారం స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సంక్షేమశాఖ సహకారంతో ట్రాన్స్ జెండర్ లతో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమశాఖ అధికారిణి వాణిశ్రీ, స్వీప్ అధికారులు ఎస్సీ కార్పొరేషన్ ఈ.డి.కె.లక్ష్మినారాయణ, జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి చిత్రు, స్వీప్ జిల్లా కమిటీ సభ్యుడు సిరిసిల్ల శ్రీనివాస్ తో పాటు అంగన్ వాడి ఉద్యోగులు, బిఎల్వోలు, ఉమెన్ ఎంపవర్ మెంట్ ఉద్యోగులు, జిల్లా ఎన్నికల ఐకాన్, ట్రాన్స్ జెండర్ నిహారిక, ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ఒక ర్యాలీ నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ..మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో అర్హత గల ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సివిజిల్ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లను ను వినియోగించుకోవచ్చని అన్నారు. కాగా, అంతకుముందు సమావేశం లో ట్రాన్స్ జెండర్లు తమ జీవనోపాధి, వారు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా అధికారయంత్రాంగం దృష్టి పెట్టి పరిష్కరించి, తమకు ఉపాధి కల్పించాలని కోరారు.

## గూడూరు నగర పంచాయతీలో

# 20 మంది వార్డు వాలంటీర్ల రాజీనామా



**గూడూరు** కోడుమూరు నియోజకవర్గంలో గూడూరు నగర పంచాయతీలో వార్డు వాలంటీర్లుగా పనిచేయుచున్న 20 మంది వార్డు వాలంటీర్లు వారి వ్యక్తిగత కారణాలవల్ల వారి వాలంటీర్ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు . 20 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను గూడూరు నగర పంచాయతీలో మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి కి అందజేయడం జరిగింది మొదటి సచివాలయంలో ఆరుగురు ,ఆరవ సచివాలయంలో ముగ్గురు, షేక్ రేష్మ ,ఆ.నా. అలీమ్ ,కుమ్మరి శేఖర్ సచివాలయంలో ముగ్గురు ,రెండవ సచివాలయంలో ముగ్గురు ,మూడవ సచివాలయంలో ఇద్దరు వార్డు వాలంటీర్లు రాజీనామా చేశారు.

## ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఆళ్లగడ్డ** రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని ఆళ్లగడ్డ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మల్లికార్జునరెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మెప్మా, రాజకీయ పార్టీలు, బిఎల్ ఓ లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014, 2019 ఎన్నికలలో గర్ల్స్ హై స్కూల్ పోలింగ్ బూత్ లో చోటు చేసుకున్న సంఘటనల దృష్ట్యా మరో మారు అలాంటి పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 వరకు పోలింగ్ జరుగుతుందని ప్రజలు ముఖ్యంగా మహిళలు ఉదయం 11 గంటల లోపు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికలలో రాజకీయ పార్టీల ప్రలోభాలకు ఎవరు గురికారాదని డబ్బులు తీసుకొని ఓట్లు వేయడం లాంటి చర్యలకు స్వస్తి చెప్పాలని రిటర్నింగ్ అధికారి మల్లికార్జున్రెడ్డి సూచించారు. ఆళ్లగడ్డ డి.ఎస్.పి షేక్ షర్ఫుద్దిన్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కేసులలో ఎవరైనా ఇరుక్కుంటే కచ్చితంగా జైలుకు వెళ్ళవలసి ఉంటుందని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కొత్త వ్యక్తులు వేరే ప్రాంతం వారు ఎవరు ఉండరాదని స్థానికేతరులు నేరచరిత్ర కలవారికి ఇళ్లలో ఆశ్రయం కల్పిస్తే వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేసే అధికారం పోలీసు శాఖకు ఉందని తెలిపారు.

### 144 సెక్షన్...30 పోలీస్ యాక్ట్..

ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా 144 వ సెక్షన్, 30 పోలీస్ అక్ట్ అమలులో ఉంటుందని డీఎస్పీ షేక్ షర్బుద్ధిన్ తెలిపారు. ఈ సమావేశంలో రమేష్ బాబు, మండల తాసిల్దార్ నజీర్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు టౌన్ నాతి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**ఆళ్లగడ్డ** గ్రామాలలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని రూరల్ సీఐ హనుమంతు నాయక్ హెచ్చరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆళ్లగడ్డ డీఎస్పీ షర్ఫుద్దీన్ పర్యవేక్షణలో ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మకమైన గ్రామాలైన బ.లింగందిన్నే మరియు చిన్నకందుకూరు లో ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతు నాయక్, రూరల్ ఎస్సై నరసింహులు కలిసి బిఎస్ఎఫ్ సిబ్బంది, ఆళ్లగడ్డ రూరల్ సర్కిల్ పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు వేసుకునే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.

# హైకోర్టు తీర్పు రిజర్వ్‌పై సుప్రీంకోర్టును ఆశ్రయించిన హేమంత్ సోరెన్

**న్యూఢిల్లీ :** మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి) తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వెలువరించడం లేదని పేర్కొంటూ జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ బుధవారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హేమంత్ సోరెన్ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు తన తీర్పును ఫిబ్రవరి 28న రిజర్వ్ చేసి ఇప్పటి వరకు తన నిర్ణయాన్ని చెప్పలేదని పిటిషనర్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనానికి తెలియచేశారు. జార్ఖండ్ ముఖ్యమంత్రి పదవికి హేంమంత్ సోరెన్ రాజీనామా చేసి తన వారసుడిగా పార్టీ విధేయుడు, రవాణా మంత్రి చంపయి సోరెన్‌ను ప్రకటించిన అనంతరం జనవరి 31న ఇడి ఆయనను అరెస్టు చేసింది. ఈ కేసులో ఏడు గంటల పాటు ప్రశ్నించిన తర్వాత హేమంత్ సోరెన్‌ను ఇడి అరెస్టు చేసింది.

# కేసీఆర్‌కు కఠిన సవాల్

విమర్శలు వినిపించేవి. ఒక్క మాటలో చెప్పాలంటే ఒకరో ఇద్దరో మినహా ఫలానా నాయకుడు పార్టీ మారడనే అభిప్రాయానికి తావులేకుండా పోయింది. వారు వీరు అనేదీ లేకుండా అన్ని పార్టీలకు చెందిన వారంతా బీఆర్ఎస్ లో చేరిపోయారు. విపక్షాలకు పోటీచేసే గట్టి అభ్యర్థిలేకుండా చేసే ప్రయత్నంలో కేసీఆర్ విజయవంతమయ్యారని అనుకోవచ్చు. కానీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షంగా ప్రజలే మారితే పరిస్థితి మరిపోతుంది. తర్వాత అదే జరిగింది.

### ఓటమి తర్వాత శరవేగంగా వలస వెళ్లిపోయిన క్యాడర్

బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓటమి వరకూ అత్యంత బలమైన పార్టీగా కనిపించింది. లోక్ సభ, రాజ్యసభ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మున్సిపల్ కార్పొరేషన్ లు, జిల్లా పరిషత్ లు, మండల, గ్రామ స్థాయి వరకు అంతా ఆ పార్టీ ప్రజా ప్రతినిధులే ఉన్నారు. వేళ్ళ మీద లెక్కించేంత మంది మాత్రమే విపక్ష పార్టీ ప్రతినిధులున్నారు. ఓ మోస్తారు సంఖ్యలో విపక్షాలు గెలిచినా తెల్లవారేసరికి గులాబీ గూటికి చేరిపోయే వారు. అసెంబ్లీ ఎన్నికల వరకు మూడవసారి ముచ్చటగా అధికారం, వందకు పైగా సీట్లు మనవే అంటూ గంభీరంగా ప్రకటించిన కేసీఆర్ తెలంగాణ ప్రజల విలక్షణ తీర్పుతో ఓటమిపాలైంది. అధికారం కోల్పోయినప్పటి నుంచి జరుగుతున్న పరిణామాలు ఆ పార్టీని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుండగా ప్రజా తీర్పు నుంచి కోలుకోకముందే పార్లమెంట్ ఎన్నికలురావడం 'అగ్ని పరీక్ష'గా మారింది. తిరిగి లోక్ సభ ఎన్నికల్లో పోటీచేసేందుకు పార్టీ సమాయత్తమవుతున్న తరుణంలో గట్టి దెబ్బతగిలింది. సిట్టింగు ఎంపీల్లో మెజార్టీ పార్టీ చేజారిపోయారు. సగం మంది బీజేపీలో చేరితే మరికొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. నిన్నటి వరకు ఎంపీలుగా ఉన్న సిట్టింగుల్లో కొందరిని మార్చాలని పార్టీ అధిష్టానం ఆలోచన చేస్తుండగా పార్టీలు మారిపోయారు. కొందరు టికెట్ రాదని మారిపోతే, మరికొందరు ఇతర పార్టీల్లో టికెట్ రావడంతో మారిపోయారు. కొందరు మాత్రం ఈ పార్టీ పక్షాన పోటీచేస్తే గెలవడం కష్టమని భావించి పార్టీ ఫిరాయించారు. అభ్యర్థులుగా ప్రకటించిన తర్వాత గడ్డం రంజిత్ రెడ్డి, కడియం కావ్యలు కాంగ్రెస్ లో చేరిపోవడం ఆ పార్టీ గెలుపు గుర్రం కాకపోవడమే కారణమని చెప్పవచ్చు. రాష్ట్రంలోని 17 స్థానాల్లో పోటీలో నిలుపగల నాయకులు ఆ పార్టీలో ఉన్నప్పటికీ నిన్న అధికారంలో ఉన్నప్పటికీ పరిస్థితికి, ఓటమి తర్వాత పరిస్థితి పూర్తిగా తారుమారైంది.ఎన్నికలన్న తర్వాత గెలుపోటములు సహజం. కానీ ఒక్క ఓటమికే బీఆర్ఎస్ చెల్లాచెదురు అవుతోంది. లోక్ సభ ఎన్నికల్లో కూడా ఇలాంటి ఓటమి ఎదురైతే.. ఇక బీఆర్ఎస్ స్థానాన్ని బీజేపీ అందుకుంటుంది.

### కేసీఆర్ ముందు అతి పెద్ద సవాల్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీని కాపాడుకునేందుకు మరోసారి రంగంలోకి దిగారు. ఆరోగ్యం సహకరించకపోయినా ఆయన బస్సు యాత్రకు సిద్ధమయ్యారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా క్షేత్రస్తాయిలో ప్రచారాన్ని కొనసాగించేందుకు బస్సు యాత్ర చేపట్టడం వల్ల కొంతైనా పార్టీ కేడర్ కు విశ్వాసం పెరుగుతోంది. ఎంపీ ఎన్నికల్లో కొంతైనా ఫలితాలు సానుకూలంగా వస్తే దాని నుంచి ఊపిరిపీల్చుకుని తర్వాత పార్టీని కింది నుంచి నిర్మాణం చేసుకునేందుకు చాన్సు దక్కుతోంది. ఈ త్రిముఖ పోటీలో బీఆరెస్ కనీసంగానైనా ఎంపీ స్థానాలు దక్కించుకోలేకపోతే మొదటికే మోసం వస్తుంది. తిరిగి పార్టీని క్షేత్రస్థాయి నుంచి నిర్మించి చిత్తుశుద్ధితో ముందుకు పోతే తప్పితే అధికారానికి బాగా అలవాటు పడిన పార్టీలో వచ్చే ఐదేళ్ళ వరకు నాయకులు, కేడర్ ను కాపాడుకోవడం అంత ఈజీ కాదు. ఎందుకంటే ప్రత్యామ్నాయం రూపంలో బీజేపీ రెడీగా ఉంది మరి. అందుకే కేసీఆర్ ఇది ఉనికి సమస్యతో కూడిన కఠినమైన సవాల్ అనుకోవచ్చు.

# కాంగ్రెస్‌తో జాగ్రత్త

ఛత్తీస్‌గఢ్ (ప్రశ్న న్యూస్) లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పిస్తున్నారు. తాజాగా, బుధవారం ఛత్తీస్‌గఢ్‌లో నిర్వహించిన ఎన్నికల సభలో హస్తం పార్టీని మరోసారి టార్గెట్ చేశారు. దోపిడీయే కాంగ్రెస్ విధానమని, ప్రజలను దోచుకోవడమే వారి లక్ష్యమని ఆరోపించారు. చనిపోయిన వారిని కూడా దోచుకోవాలనే ఆలోచనలో ఆ పార్టీ ఉందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులను దోచుకుంటుందని తాను చేసిన వ్యాఖ్యలను నిజమని ఆ పార్టీ నేతలే పరోక్షంగా నిర్ధారిస్తున్నారని ప్రధాని తూర్పారబట్టారు. ఒక్కొక్కటిగా ఆ పార్టీ ఆలోచనా విధానాన్ని నేతలు బయటపెడుతున్నారని పేర్కొన్నారు. నిజాలు బయటపడుతున్నాయని ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను పరోక్షంగా ఉదాహరించారు. 'బతికున్నంత కాలం కాంగ్రెస్ పార్టీ మిమ్మల్ని దోచుకుంటుంది చనిపోయాక కూడా మీ ఆస్తులను కాజేస్తుంది' అని మోదీ ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా 'జిందగీ కే సాత్ భీ, జిందగీ కే బాద్ భీ' అనే ఎల్ఐసీ స్లోగన్‌ను ప్రస్తావించారు. మీరు కష్టపడి సంపాదించిన సొమ్మును పన్నుల రూపంలో కాంగ్రెస్ లాక్కుంటుందని మోదీ ఆరోపించారు. చనిపోయాక మీరు మీ కుటుంబ సభ్యులకు వదిలి వెళ్లే ఆస్తులను ఎలా కాజేయాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లు అర్థమవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఈ సమయంలో శామ్ పిట్రోడా (పేరు ప్రస్తావించకుండానే) వ్యాఖ్యలే దీనికి నిదర్శనమని మోదీ చెప్పారు. జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్తులను తమ పిల్లలకు అప్పగించే వీలులేకుండా కాంగ్రెస్ పార్టీ చేయాలనుకుంటోందని మోదీ ధ్వజమెత్తారు. 'బతికున్నప్పుడు కాంగ్రెస్ విధించే పన్నులు చెల్లించలేక మీరు ఇబ్బందులకు గురవుతారు చనిపోతే మీరు వదిలివెళ్లిన ఆస్తులపై పన్నులు చెల్లించలేక మీ పిల్లలు అవస్థ పడాల్సి వస్తుంది' అని మోదీ హెచ్చరించారు. కాగా, అమెరికాలోని అమలవుతోన్న వారసత్వ పన్నును కాంగ్రెస్ సీనియర్ నేత, నాలెడ్జ్ కమిషన్ మాజీ చైర్మన్ శామ్ పిట్రోడా ప్రశంసలు కురిపించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వదిలి వెళ్లే ఆస్తులపై అమెరికా వారసత్వ పన్ను విధిస్తోందని ఆయన చెప్పారు. తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా వచ్చే సంపదలో సగభాగానికిపైగా ప్రభుత్వానికి చెందుతుందని ఆయన వివరించారు. అంటే.. వారసత్వంగా వచ్చే ప్రతి వంద డాలర్లలో దాదాపు 55 డాలర్లు వారసత్వ పన్ను కింద ప్రభుత్వం తీసేసుకుంటుందని, మిగతా 45 డాలర్లు మాత్రం వారసులకు దక్కుతుందని తెలిపారు. ఈ పద్ధతి న్యాయంగా ఉందని తాను భావిస్తున్నట్లు శామ్ పిట్రోడా వ్యాఖ్యానించారు. అయితే, ఈ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని, పార్టీకి ఎటువంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది.

# రేవంత్ రెడ్డి సవాలు స్వీకరిస్తా

చేస్తావా? ఈ విషయాలపై ఎల్లుండి నేను అసెంబ్లీ ముందు ఉన్న అమరుల స్థూపం వద్దకు చర్చకు వస్తా. కాంగ్రెస్ పార్టీ అమలు చేయాల్సిన 8 ప్రధాన హామీలు అమలు చేస్తే నేను రాజీనామా చేస్తాను. అమలు చేయకుంటే రేవంత్ రెడ్డి గారు రాజీనామా చేయాలి. 2014 ఆగస్టు 14 అర్ధరాత్రి వరకు మీకు గడువు" అని హరీశ్ రావు అన్నారు.

### హరీశ్ రావు ప్రధాన డిమాండ్లు ఇవీ

1. రెండు లక్షల రుణమాఫీ డిసెంబర్ 9 నాడే చేస్తామన్నారు. ఇంకా చేయలేదు. కనీసం దానికి సంబంధించిన విధి విధానాలు కూడా తయారు చేయలేదు. ఇప్పుడు మళ్లీ కొత్త డేట్ పెడుతున్నారు. డిసెంబర్ 9 నాడు రుణమాఫీ చేయనందుకు ముందు రేవంత్ రెడ్డి గారు రైతులకు క్షమాపణ చెప్పాలి. జరిగిన జాప్యానికి బాధ్యత వహించాలి. తాజాగా ఇచ్చిన హామీ ప్రకారమైనా ఆగస్టు 15లోపు వందకు వంద శాతం రుణమాఫీ చేయాలి.
2. మహాలక్ష్మి పథకం కింద ప్రతీ మహిళకు నెలకు 2,500 ఇస్తామన్నారు. ఇప్పటికి నాలుగు నెలలు గడిచి పోయాయి. ఒక్కో మహిళలకు మీరు ఇప్పటికే 10,000 బాకీ ఉన్నారు. ఎప్పుడు ఈ బాకీ తీరుస్తారు. నెల నెలా ఎప్పటి నుంచి ఖాతాలో వేస్తారు?
3. కల్యాణలక్ష్మి పథకం కింద ఇచ్చే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు. గడిచిన నాలుగు నెలల్లో వేల సంఖ్యలో పెళ్లిళ్లు జరిగాయి. వారికి బంగారం ఎప్పుడు ఇస్తారు?
4. రైతుభరోసా కింద ఎకరానికి 15,000 చొప్పున ఇస్తామన్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత రబీ సీజన్ లో రైతుబంధుకు పెంచిన సాయం అందిస్తామని చెప్పారు. కానీ మేమిచ్చిన రైతుబంధు పథకం డబ్బులే ఇంకా అందరికీ అందలేదు. గడిచిన రబీసీజన్ కు ఎకరానికి 5 వేలు బకాయి పడ్డారు. మళ్లీ ఖరీఫ్ సీజన్ లో జూన్ నుంచి మీరు ఎకరానికి 15,000 ఇవ్వాల్సి ఉంది. ఎప్పుడు ఇస్తారు? ఎంత ఇస్తారు? అసలు ఇస్తారా? ఇవ్వరా?
5. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతీ పంటకు క్వింటాకు 500 చొప్పున బోనస్ ఇస్తామన్నారు. రబీ సీజన్ నుంచే ఇస్తామని చెప్పారు. కానీ రబీ సీజన్ లో ఒక్క క్వింటాకు కూడా బోనస్ ఇవ్వలేదు. దానికి ఎవరు బాధ్యత వహిస్తారు?
6. వ్యవసాయ కూలీలకు 12 వేల చొప్పు ఆర్థిక సాయం చేస్తామన్నారు. వంద రోజుల్లో చేస్తామని చెపితే, నాలుగు నెలలు దాటి ఐదో నెల గడుస్తోంది. వ్యవసాయ కూలీలకు డబ్బులు ఎప్పుడు ఇస్తారు?
7. చేయూత పథకం కింద పెన్షన్ ను 2 వేల నుంచి నాలుగు వేలకు పెంచుతామన్నారు. కానీ నేటికీ పెంచిన పెన్షన్ రావడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు వేల చొప్పున ఇచ్చే పెన్షన్ కూడా మీరు జనవరి నెలకు ఇవ్వలేదు. నెలకు రెండు వేల చొప్పున ఐదు నెలలకు గాను, మీరు ఒక్కొక్కరికీ పదివేల రూపాయలు బాకీ పడ్డారు. జనవరి నెలకు సంబంధించిన మొత్తం ఎగ్గొట్టారు. ఆ నెలది కూడా బకాయి పడ్డారు. బకాయిలు ఎప్పుడు ఇస్తారు? పెంచిన పెన్షన్ ఎప్పుడిస్తారు?
8. నిరుద్యోగ భృతి కింద నెలకు 4,000 ఇస్తామని హామీ ఇచ్చారు. నేటి వరకు ఎవరికీ ఇవ్వలేదు. ఐదు నెలలకు గాను, ఒక్కో నిరుద్యోగికి మీరు 20,000 బాకీ పడ్డారు. అవి ఎప్పుడు ఇస్తారు" అని హరీశ్ రావు డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.

# రావాలని డిమాండ్ చేశారు.

### తెలంగాణ రెండో రాజధానిగా వరంగల్

రేవంత్ నోటి వెంట తెలంగాణ రెండో రాజధాని ప్రస్తావన వచ్చింది. తెలంగాణకు వరంగల్ రెండో రాజధానిగా అన్ని అర్హతలున్నాయని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని లోక్ సభ ఎన్నికల్లోనూ మరోసారి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఇండ్రస్ట్రియల్ కారిడార్ ను తీసుకు వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తమదేనని అన్నారు.

### వరంగల్ కు ఔటర్ రింగ్ రోడ్డు, విమానాశ్రయం

వానలొస్తే వరంగల్ చిన్న సముద్రంలా మారిపోతుందన్నారు. వరంగల్ ను అందమైన నగరంగా తీర్చిదిద్దుతామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. వరంగల్ పట్టణానికి ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు ఎయిర్ పోర్టు కూడా నిర్మిస్తామని ప్రకటించారు. ఆ బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. వరంగల్ పట్టణాన్ని పీడిస్తున్న చెత్త సమస్యకు పరిష్కారం చూపుతామని కూడా ఆయన మాటఇచ్చారు.ఇక్కడేకూర్చునిసమస్యలను పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

### కల్వకుంట్ల కుటుంబం పీడ విరగడ అయింది

గత పదేళ్లుగా కల్వకుంట్ల కుటుంబం దోచుకుతినిందన్నారు. మామా అల్లుళ్లకు ఇంకా అధికార మత్తు దిగినట్లు లేదని అన్నారు. తెలంగాణను దోచుకున్న కల్వకుంట్ల కుటుంబం పీడ విరగడయిందని రేవంత్ రెడ్డి అన్నారు. అధికారం పోయిందని కొంత మంది తోక తెగిన బల్లుల్లా ఎగిరెగిరి పడుతున్నరని విమర్శించారు. కేసీఆర్ చచ్చిన పాము అని ఎంత కొట్టిన వేస్ట్ అని తేల్చి చెప్పారు.

### బీజేపీ, మోదీపైనా రేవంత్ విమర్శలు

వరంగల్ కు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. కాజీ పేట కోచ్ ఫ్యాక్టరీని కూడా పక్క రాష్ట్రాలకు తరలించుకుపోయారని విమర్శించారు. ఎన్నో పోరాటాలు చేస్తే కానీ గిరిజన యూనివర్శిటీని మంజూరు చేయలేదన్నారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ పేరుతో మోసం చేశారని చేనేతపై జీఎస్టీ వేసి చేనేతలపై బారం మోపారన్నారు. రైతు వ్యతిరేకత ప్రభుత్వం అయిన మోదీ సర్కార్ కు ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు.

# ఈ దద్దమ్మలకు దమ్ములేదు

తెచ్చుకున్నాం. అనాటి నుంచి నేటి వరకు తెలంగాణ బతుకే నీళ్ల కోసం పోరాటం జరిగింది. సాగర్‌లో నీళ్లు ఉండే ఇవ్వగలిగే అవకాశం ఉండే. ఈ దద్దమ్మలకు దమ్ములేదు. కాంగ్రెస్ మంత్రులు దద్దమ్మల్లాగా పోయి కేఆర్ఎంబీని కేంద్రానికి అప్పగించారు. అరవై ఏండ్లనుంచి మనకు శత్రువే కాంగ్రెస్ పార్టీ. రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామన్నారు. రైతులకు కూడా చెప్పులున్నాయని చెప్పిన. కేసీఆర్ పొంగనే కట్కా బంజేసినట్టు కరెంటు బందయింది ఎందుకు? ఎందుకు బాధ పెడుతున్నారూ ప్రజలను. మిగులు కరెంటు మీకు అప్పగించి పోతే కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత మిషన్ భగీరత ఎందుకు నీళ్లు ఇస్తలేరు.పంటలెండబెడుతున్నారు, రైతు బంధు ఎగ్గొట్టినారు, దేశంలో లేని విధంగా రైతుకు పంట పెట్టుబడి అందించాం. నేను వస్తుంటే దారిలో రైతులు తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. 20 రోజులనుంచి వడ్లు కొంటాలేరని గోస పడుతున్నారు. కల్యాణలక్ష్మికి తులం బంగారం ఇస్తామన్నారు వచ్చిందా ఎవరికన్నా..? లగెత్తండి పరిగెత్తండి రెండు లక్షలు తెచ్చుకోండి. డిసెంబర్ 9 నాడు రద్దు చేస్తామన్నారు. నిరుద్యోగులకు భృతి ఇస్తామన్నారు. ఇవ్వాళ మేం అనలేదు అని అబద్దాలాడుతుండ్రు.కేసీఆర్ అనవాళ్ళ లేకుండా జేస్తారా? నేను కట్టిన సెక్రటేరియట్, యాదాద్రి, పోలీస్ కంట్రోల్ రూం అన్నీ కూలగొడతరా? మీరు నన్ను జైల్లో పెడతారా? మీ మాటలకు బెదిరేదిలేదు. పదిహేను ఏండ్లు పోరాటం చేసి సాధించి పదేండ్లు అభివృద్ధి చేసిన నన్ను పట్టుకుని పేగులు తీస్తాం మెదలేసుకుంటాం అంటారా? ఒక సీఎం ఇట్లా మాట్లాడొచ్చునా? అంబేద్కర్ పుణ్యమా అని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ వచ్చింది. వారిని స్మరించుకునే సోయిలేదు ఈ ప్రభుత్వానికి. హామీలు ఎగ్గొట్టి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు తెలంగాణ ప్రజలకు పంచాతీ పడ్డది. మన హక్కులను కాపాడుకోవాలంటే మన తరపున కొట్లాడడానికి మనకో పంచాతీ పెద్ద కావాలి. మనకు పంచాతీ పెద్ద ఎవరు? బీఆర్ఎస్ బలమే తెలంగాణ ప్రజల బలం. రాబోయే లోకసభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి నల్గొండ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించండి. మీ తరపున కొట్లాడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి భూమ్యాకాశాలు ఏకం చేసైనా కాంగ్రెస్ హామీలను మెడలు వంచి అమలు చేయిస్తా" అని కేసీఆర్ వ్యాఖ్యలు చేశారు.

# వైఎస్సార్‌ను బూతులు తిట్టిన బొత్స తండ్రి సమానులా.?

నిర్వహించిన బస్సు యాత్ర సభలో జగన్ బొత్సను ఓటర్లకు పరిచయం చేస్తూ తన తండ్రి లాంటి వాడన్నారు. గతంలో కాంగ్రెస్ లో ఉన్న బొత్స సత్యనారాయణ జగన్ తో పాటు విజయమ్మ, వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కూడా విమర్శించారు. తర్వాత వైసీపీలో చేరారు. ఆ మాటల్ని ఇప్పుడు గుర్తు చేసిన షర్మిల జగన్ పై విమర్శలు గుప్పించారు.

### జగన్ కేబినెట్ లో అందరూ వైఎస్ ను తిట్టిన వాళ్లే

ఇదే బొత్స సత్యనారాయణ రాజశేఖర్ రెడ్డిని తాగుబోతు అని తిట్టారు ఇదే బొత్స సత్యనారాయణ జగన్మోహన్ రెడ్డికి ఉరి శిక్ష వేయాలని కూడా అన్నారు. ఆఖరికి వైఎస్ రాజశేఖర్ రెడ్డి భార్య విజయమ్మను కూడా బొత్స అనేక మాటలు అన్నారన్నారు. అలాంటి బొత్స ఇప్పుడు జగన్మోహన్ రెడ్డికి నాన్నలాంటి వారయ్యారని మండిపడ్డారు. ఒక్క బొత్స మాత్రమే కాదని ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి మంత్రి వర్గంలో వైఎస్ఆర్ ను అభిమానించే వారే లేరన్నారు. వైఎస్ పై అభిమానం ఉన్న వాళు ఆయనను గౌరవించేవారు కేబినెట్ లో లేరన్నారు. మంత్రులు అందరూ రాజశేఖర్ రెడ్డిని తిట్టిన వాళ్లేనన్నారు. వైఎస్ ను తిట్టిన వాళ్లే మంత్రులుగా ఉన్నారన్నారు.

### జగన్ కోసం పని చేసిన వాళ్లు ఏమీ కారు

జగన్ కోసం పని చేసిన వాళ్లు ఆయనకు ఏమీ కారని కానీ బొత్స లాంటి వాళ్లు మాత్రం తండి సమానులయ్యారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ కోసం మూడు వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన వారు గొడ్డలి పోట్లకు గురైన వారు ఆయనకు ఏమీ కావడం లేదన్నారు. అసలు వైఎస్ఆర్ అనే పేరులోనే వైఎస్ఆర్ లేడన్నారు. వై అంటే సుబ్బారెడ్డి, ఎస్ అంటే సాయిరెడ్డి, ఆర్ అంటే సజ్జల రామకృష్ణారెడ్డి అని గుర్తు చేశారు. మరి వైఎస్ఆర్‌లో వైఎస్ఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు.

### ఆస్తులు పంచకుండా అప్పులుగా ఇచ్చారని పరోక్షంగా విమర్శిస్తున్న షర్మిల

షర్మిల తన ఎన్నికల అఫిడవిట్ లో రూ. 83 కోట్ల మేర అప్పు జగన్ ఇచ్చినట్లుగా చూపించారు. దీనపై ఆమె స్పందించినప్పుడు కొంత మంది సోదరులు ఆస్తిని పంచి ఇవ్వకుండా ఒక్క కొసరు ఇచ్చి అది కూడా అప్పు కూడా రాయించుకుంటారని మండిపడ్డారు. అది జగన్ గురించేనని భావిస్తున్నారు. కొన్నాళ్లుగా జగన్ తో పూర్తిగ విబేధిస్తున్న షర్మిల సొంత రాజకీయ బాట పట్టారు. కుటుంబంలో వ్యక్తిగత విబేధాలు కూడా రావడంతో ఆమె జగన్ పై నేరుగా విమర్శలు గుప్పిస్తున్నారు.

# డబుల్ సంచరీకి మీరంతా సిద్ధమా.?

సిద్ధం. మన పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు బాగుపడిన ప్రభుత్వ పాఠశాలలు సిద్ధం. సొంత ఊళ్ళోనే సేవలు అందించేందుకు 15002 గ్రామ, వార్డు సచివాలయాలు సిద్ధం. మీ బిడ్డ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం చేశాం. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ ముందుకే చంద్రబాబుకు ఓటేస్తే పథకాలకు ముంగిపే. మూడు పార్టీల కూటమి మోసాలకు చెంపచెళ్లు మనేలా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఇవి కేవలం ఎమ్మెల్యేలను మాత్రమే ఎన్నుకునేందుకు జరిగే ఎన్నికలు మాత్రమే కాదనీ ప్రజలు గుర్తు పెట్టుకోవాలి.

### చంద్రబాబువి అబద్ధపు హామీలు

చంద్రబాబు మంచి పనులు చేశానని చెప్పుకోలేడు. అందుకే నన్ను తిట్టడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నాడు. ఇదొక రాజకీయం అవుతుందా చంద్రబాబూ.? ఎన్నికల్లో మోసం చేసి, కుట్రలు, కుతంత్రాలతో గెలవాలి అనుకునే చంద్రబాబుకు అయన ఆధ్వర్యంలో జతకట్టిన జెండాలకు ప్రజలు ఈ ఎన్నికల్లో సరైన సమాధానం చెప్పాలి. అబద్ధపు హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు. అధికారం. వస్తే దోచుకోవడం, పంచుకోవడమే వారి అలవాటు. చంద్రబాబులా నేను మోసపు హామీలు ఇవ్వను. బాబు లాంటి మోసగాడు కావాలా? జగన్ లాంటి నిజాయతీపరుడు కావాలా?చంద్రబాబు పేరు చెబితే ఒక్క మంచి పని కూడా గుర్తుకురాదు. 2014లో ఇదే కూటమి చేసిన మోసాలు గుర్తున్నాయా? రైతు రుణమాఫీ చేస్తానన్నాడు, చేశాడా? పొదుపు సంఘాల రుణాలు రద్దు చేస్తానన్నాడు, చేశాడా? రూ.10 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ అన్నాడు, చేశాడా? ఇంటికో ఉద్యోగం అన్నాడు, ఇచ్చాడా? ఉద్యోగం ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి అన్నాడు ఇచ్చాడా? అర్హులకు మూడు సెంట్ల స్థలం ఇస్తానన్నాడు ఇచ్చాడా? సింగపూర్‌ను మించి అభివృద్ధి చేస్తానన్నాడు చేశాడా? ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తానన్నాడు నిర్మించాడా? ఆడబిడ్డ పుడితే రూ. 25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు చేశాడా?" అని సీఎం జగన్ ప్రశ్నించారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్‌కి లైన్ క్లియర్

చేస్తోంది. అయితే మొదటి విడతగా 800 మెగా వాట్లను ఉత్పత్తి చేసే రెండు యూనిట్లతో 1600 మెగా వాట్ల విద్యుత్ ను జెన్కో ఉత్పత్తి చేయనుంది. ఆ తర్వాత రెండవ విడతలో 800 మెగా వాట్ల మూడు యూనిట్లతో 2400 మెగా వాట్ల ఉత్పత్తి, మొత్తం గా 4000 మెగా వాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో యాదాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటయింది.

### జాప్యానికి కారణమిదే..

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం నల్లగొండ జిల్లా దామరచర్లలోని వీర్లపాలెంలో నిర్మించారు. 4 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి దీని సామర్థ్యం. రూ.30 వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. ఈ పవర్ ప్లాంటు దక్షిణ భారతదేశంలోని రెండో అతిపెద్ద విద్యుత్ కేంద్రం. 2015, జూన్ 8న అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దీనికి భూమి పూజ చేశారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో నిర్మించనున్న ఈ ప్లాంట్ కు జూన్ 26, 2017లో కేంద్ర పర్యావణ శాఖ అనుమతి ఇచ్చింది. దీంతో రూ. 29వేల కోట్ల రూపాయతో జెన్కో యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. ప్రయివేటు ఏజెన్సీలకు ఈ పనులు కట్టబెట్టకుండా ఆనాడు కేసీఆర్ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థ బీహెచ్ఈఎల్ కు ఆ నిర్మాణ పనుల బాధ్యతలను అప్పగించింది. నిర్మాణ పనులు పూర్తవుతుండగా ఈ ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి చేపడితే నల్లమల అభయారణ్యంలో ఉన్న ప్రాణులకు ముప్పు ఏర్పడుతుందని దీని అనుమతులు రద్దు చేయాలని కోరుతూ ముంబయికి చెందిన కన్జర్వేటీవ్ యాక్షన్ ట్రస్ట్, విశాఖపట్నంకు చెందిన సమత అనే స్వచ్ఛంధ సంస్థ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేసింది. దీంతో ఆ ఎన్జీటీ యాదాద్రి అనుమతులపై స్టే విధించింది. వన్య ప్రాణులకు ఏర్పడే ముప్పుపై అధ్యయనం చేసి టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ జారీ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్జీటీ ఆదేశించింది. అయితే కేంద్ర ప్రభుత్వం టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ జారీ చేయకుండా జాప్యం చేసింది. దీంతో ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరిగింది. అనుకున్న గడువులో ప్లాంట్ నిర్మాణ పనులు పూర్తి కాలేదు. కేంద్ర పర్యావరణ శాఖ జాప్యం చేస్తోంది టర్మ్ ఆఫ్ రిఫరెన్స్ తో సంబంధం లేకుండా విద్యుత్ ఉత్పత్తికి అనుమతి ఇవ్వాలని జెన్కో గ్రీన్ ట్రిబ్యునల్ లో పిటిషన్ వేసింది.జెన్కో పిటిషన్ స్వీకరించిన గ్రీన్ ట్రిబ్యునల్ తాజాగా పర్యావరణ అనుమతికి అవసరమైన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ పై నివేదిక పంపాలని ఆదేశించింది. యాదాద్రికి ఎంత దూరంలో అంటే ఏరియల్ డిస్టెన్స్ ఎంత ఉందో తెలియజేయాలని జెన్కోను పర్యావరణ శాఖ ఆదేశించింది. ఆ ఆదేశాల మేరకు రాష్ట్ర అటవీ శాఖ సైతం సర్వే జరిపి అమ్రాబాద్ రిజర్వ్ ఫారెస్ట్ యాదాద్రి ప్లాంట్ కు 14.3 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు తెల్చి చెప్పింది. ఈ నివేదిక అనుసరించి కేంద్ర అటవీ పర్యావరణ శాఖ సానుకూలతను వ్యక్తం చేస్తూనే.. గతంలో పర్యావరణ అనుమతులకోసం ప్రజాభిప్రాయ సేకరణ చేశారని, అది కాకుండా మళ్లీ ప్రజాభిప్రాయ సేకరణ చేసి పంపాలని సూచించింది.

### రిజ్వీ రాకతో పర్యావరణ అనుమతులు వేగవంతం

విద్యుత్ శాఖకు ముఖ్య కార్యదర్శిగా సయ్యద్ ముర్తజా ఆలీ రిజ్వీ బాధ్యతలు చేపట్టడంతో యాదాద్రి అనుమతి వ్యవహారం వేగంగా సాగింది. యాదాద్రి ప్లాంట్ వద్దే ఉంటూ రిజ్వీ తనదైన శైలిలో పనులు వేగంగా సాగేలా వ్యవహారం నడిపారు. కేంద్రం సూచించిన ప్రకారం మరో విడత ప్రజాభిప్రాయ సేకరణ చేసి పంపండతో తాజాగా కేంద్ర అటవీ పర్యావరణ శాఖ యాదాద్రి పవర్ ప్లాంట్ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. యాదాద్రి ప్రాంట్ పూర్తి స్థాయిలో ఉత్పత్తి చేస్తే మరో నాలుగు వేల మెగావాట్ల అదనపు విద్యుత్పత్తి అందుబాటులోకి రానుంది. దీంతో ఇతర రాష్ట్రాల నుండి విద్యుత్ కొనే పరిస్థితి ఉండదు.

# వై కాంట్ పులివెందుల.?

బదులిచ్చారు. "జగన్ నేడు కూడా అంటున్నాడు 175కి 175, 25కి 25 అంటున్నాడు. ఆ 175కి 175 మనవే, ఆ 25కి 25 మనవే ఇప్పుడు నెల్లిమర్ల నుంచి సవాల్ విసురుతున్నా వై కాంట్ పులివెందుల? ఏ ముఖం పెట్టుకుని పులివెందులలో ఓటు అడుగుతావు? బాబాయ్ ని చంపావని ఓటు అడుగుతావా? నెల్లిమర్లలో ఏ ముఖం పెట్టుకుని ఓటు అడుగుతావు? రేపు గొడ్డలి పంపిస్తానని ఓటు అడుగుతావా? అందుకే అభివృద్ధి చేసే పార్టీలకు ఓటేయాలని కోరుతున్నాను. జగన్ రుషికొండను మింగేస్తే, ఇక్కడ ఉండే అప్పలనాయుడు ఆయనను ఆదర్శంగా తీసుకున్నాడు. మొత్తం నియోజకవర్గంలోని కొండలన్నీ మింగేసిన అనకొండ ఈ అప్పలనాయుడు" అంటూ చంద్రబాబు విమర్శనాస్త్రాలు సంధించారు. ముఖ్యమంత్రిని ఒక్క మాట అంటే పోలీసులు గోడలు దూకి వచ్చి అరెస్ట్ చేస్తారని, కానీ దేవుడి విగ్రహానికి తల తీసేస్తే ఒక్క మాట కూడా మాట్లాడరని చంద్రబాబు పోలీసులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చివరికి ఆ విషయంలో కూడా తనపైనే కేసులు పెడతారని అన్నారు. తన మీద ఉండే 22 కేసుల్లో అది కూడా ఒక కేసు అని వెల్లడించారు. "దేవుడికి అన్యాయం జరిగిందని నేను చెబితే, నాపై కేసు పెట్టి బొక్కలో వేస్తామన్నారు అదీ పిచ్చి తుగ్లక్ పరిపాలన. ఈ తుగ్లక్ ను కొనసాగిస్తారా? బస్సు యాత్రలో ఇప్పుడు ఉత్తరాంధ్రలోనే తిరుగుతున్నాడు. సవాల్ విసురుతున్నా ఉత్తరాంధ్రకు ఒక్క ప్రాజెక్టునైనా తెచ్చావా సైకో జగన్? ఒక్క సాగునీటి ప్రాజక్టునైనా పూర్తి చేశావా? యువతకు ఉద్యోగాలు ఇచ్చావా? మహిళలకు న్యాయం చేశావా? ఎవరికీ న్యాయం చేయనివాడు ఇప్పుడొచ్చి కోతలు కోస్తున్నాడు. నేను భోగాపురం ఎయిర్ పోర్టు తీసుకువచ్చాను. నేను ఎయిర్ పోర్టు పెట్టాలనుకుంటే విశాఖ, తూర్పు గోదావరి జిల్లా మధ్యలో పెట్టేవాడ్ని కానీ నాకు ఉత్తరాంధ్రపై ప్రేమ ఉంది. అందుకే భోగాపురంలో పెడితే ఇక్కడ్నించి ఉత్తరాంధ్రకు ముఖద్వారం అవుతుందని భావించాను. తద్వారా పరిశ్రమలు వస్తాయి, మీకు ఉపాధి లభిస్తుందని ఆశించాను. నేను అధికారంలో ఉంటే ఈ పాటికి భోగాపురం పూర్తయ్యేది. 2750 ఎకరాల భూసేకరణ చేసి, శంకుస్థాపన చేశాను. కానీ ఈ సైకో జగన్ నేను ఎక్కడైనా శంకుస్థాపన చేస్తే, దానికి మళ్లీ శంకుస్థాపన చేస్తాడు, పనిమాత్రం పూర్తి చేయడు. నేనుంటే 2021కే భోగాపురం పూర్తయ్యేది. ఇప్పుడు హామీ ఇస్తున్నా ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టును 2025కి పూర్తి చేస్తాను. ఒక ఎయిర్ పోర్టు వస్తే పరిశ్రమలు వస్తాయి, పరిశ్రమలు వస్తే పిల్లలకు ఉద్యోగాలు ఇస్తాయి. జగన్ కు ఇంకా దింపుడు కల్లం ఆశలు పోలేదు. శ్రీకాకుళంలో మీటింగ్ పెట్టాడు క్వార్టర్ బాటిల్ ఇచ్చాడు, బిర్యానీ ప్యాకెట్లు ఇచ్చాడు, రూ.500 ఇచ్చాడు, ఎంత ఇచ్చినా ఇక్కడి మన మీటింగ్ కు వచ్చినంత జోష్ జగన్ మీటింగ్ కు వస్తుందా? ఇవాళ నెల్లిమర్లలో జనసముద్రం కనిపిస్తోంది. చూసినంత మేర జనం కనిపిస్తూనే ఉన్నారు.మీకు ఒకటే హామీ ఇస్తున్నా, ఇవాళ నేను, పవన్ కల్యాణ్, బీజేపీ కలిశాం. ఎంతో తగ్గి రాష్ట్రం కోసం నిర్ణయం తీసుకున్నాం. అధికారం కోసం కాదు పిల్లల బంగారు భవిష్యత్తు కోసం కూటమిగా ఏర్పడ్డాం. సైకో పోవాలి రాష్ట్రం బాగుపడాలి అన్న ధ్యేయంతో పనిచేశాం. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా. మాపై అభిమానం ఉంటే చాలదు. రేపు ఎన్నికల రోజున అభ్యర్థులను గెలిపించాలి. ఇక్కడ నెల్లిమర్ల నుంచి జనసేన పార్టీ నుంచి మాధవి పోటీ చేస్తున్నారు. గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఆమెను అసెంబ్లీకి పంపాలి. పవన్ కల్యాణ్ పై అభిమానం ఉండే జనసైనికులు అటు అసెంబ్లీ సెగ్మెంట్లో మాధవికి ఓటు వేసి, ఇటు పార్లమెంటు సెగ్మెంట్లో టీడీపీ అభ్యర్థికి ఓటేయాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# జగన్ సైకో పాత్, సోషియో పాత్

జరగదని, కానీ ప్రజలకు నష్టం కలుగుతుంటే, అన్ని వర్గాలవారు నలిగిపోతుంటే చూడలేక పొత్తు కుదుర్చుకున్నామని పవన్ కల్యాణ్ వివరించారు.ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆగాలి, ఇక్కడ పరిశ్రమలు రావాలి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు రావాలి అనే బలమైన సంకల్పంతో పొత్తు కుదుర్చుకున్నాం అని స్పష్టం చేశారు. కూటమి అధికారంలోకి రాగానే నెల్లిమర్ల జూట్ మిల్ తిరిగి తెరిపిస్తామని హామీ ఇచ్చారు. "నాడు రామతీర్థం క్షేత్రంలో రాముడి తలను తీసేయడం చూశాక ఎంతో బాధ కలిగింది. ఏ దేవుడైనా కానీ, ఏ మందిరం అయినా కానీ ఈ రోజుకీ ఒక్క చర్య కూడా తీసుకోలేదు. మనంలో మనం కొట్టుకోవాలి, మత కలహాలు రావాలి అప్పుడు తాను అధికారంలో ఉండొచ్చు ఇది పోవాలి అంటే శాంతిభద్రతను కట్టుదిట్టంగా అమలు చేసే ప్రభుత్వం కావాలి. గత టీడీపీ ప్రభుత్వంలో దేవాలయాలపై ఒక్క ఘటన కూడా జరగలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక 240 పైచిలుకు దుర్ఘటనలు జరిగాయి. ఎన్డీయే ప్రభుత్వం బలమైన లా అండ్ ఆర్డర్ ను తీసుకువస్తుంది.చంద్రబాబు నాడు ఏ ప్రదేశంలో ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేశారో, అదే ప్రాంతంలో మళ్లీ శంకుస్థాపన చేసి భూముల రేట్లు పెంచారు. కానీ భూమి మిగల్లేదు, డబ్బులు రాలేదు. నాడు అమరావతికి 35 వేల ఎకరాలు కాదు 55 వేల ఎకరాలు కావాలన్న వ్యక్తి ఇవాళ మూడు రాజధానులు అంటున్నాడు. మరి ఈ రోజుకీ మనకు రాజధాని లేదు. ప్రతిపక్షంలో ఉండగా, ఆ భూములు ఏమైపోయాయి అంటూ పోరాటం చేసినట్టు నటించాడు. నాడు చంద్రబాబు ఎయిర్ పోర్టు కోసం జీఎమ్మార్ సంస్థకు భూములిస్తే తప్పని చెప్పిన జగన్ ఇవాళ అధికారంలోకి వచ్చాక రివర్స్ టెండరింగ్ అంటూ అదే జీఎమ్మార్ సంస్థకు ఇచ్చాడు. ఇలాంటి తలతిక్క పనులను ఏమంటామంటే నవనందులు చేసే పనులు అంటాం. మగధ రాజ్యంలో చాణక్యచంద్రుగుప్తుల హయాంలో నవనందులు ఉండేవాళ్లు. తలతిక్క పనులు, హింస, దోపిడీలు ఇవన్నీ చేసేవాళ్లు. ఇప్పుడు ప్రజలందరూ చాణక్యచంద్రగుప్తుల్లా అవ్వాలి.. వ్యూహం పన్ని చంద్రగుప్తుల్లా పోరాటం చేయాలి అప్పుడు గానీ ఈ వైసీపీ నవనందులను గద్దె దింపలేం.చాలా తక్కువ సమయం ఉంది మనకు. ఇన్ని సంవత్సరాలు బలంగా రోడ్లపైకి వచ్చాం, దెబ్బలు తిన్నాం, తిట్లు తిన్నాం, నానా మాటలు అనిపించుకున్నాం, ఎప్పుడూ ఇంట్లోంచి బయటకు రాని మా ఇంటి ఆడపడుచులను కూడా తిట్టించుకున్నాం ప్రజల భవిష్యత్తు కోసమే ఇదంతా భరించాం. ఇవాళ జగన్ కు చిన్న గులకరాయి తగిలితే అది రాష్ట్రానికే తగిలిన దెబ్బ అన్నంతగా హంగామా చేస్తున్నారు. వాళ్ల కుటుంబంలో గొడ్డలివేటు గురించి అందరికీ తెలుసు అది గాయం కాదు! బాలుడు అమర్నాథ్ ను చెరుకుతోటలోకి తీసుకెళ్లి దహనం చేసినప్పుడు మన మనసులు గాయపడవు, రాములవారి విగ్రహం కిందపడినా మా మనోభావాలు గాయపడవు, ఇతడికి గులకరాయి తగిలితే మాత్రం రాష్ట్రమంతా కదిలిపోవాలి.నిన్న నా అఫిడవిట్ చూశారు. దాదాపు రూ.65 కోట్లు ట్యాక్స్ కట్టాను నా సత్తా ఎంతో చూడండి. అంత ట్యాక్స్ కట్టేవాడ్ని నాకు రాజకీయాల్లో డబ్బు సంపాదించాల్సిన అవసరం ఏముంది? కానీ మీ కన్నీరు ఒక చుక్క తుడవగలిగితే నాకు కలిగే ఆనందం అంతా ఇంతా కాదు. ఈ ముఖ్యమంత్రి లేస్తే క్లాస్ వార్ అంటూ మాట్లాడతాడు. చంద్రబాబు గారు, నేను పేదలను దోచేస్తామంట. కౌలు రైతులకు అండగా నిలిచేందుకు కోట్ల రూపాయలు ఇచ్చినవాడ్ని నేను.

# లవ్‌మీ చిత్రం విడుదల వాయిదా




టాలీవుడ్ యువ నటులు ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'లవ్‌మీ'. 'ఇఫ్ యు డేర్' ఉపశీర్షిక. దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహిస్తున్నాడు.

ఓ కుర్రాడు దెయ్యాన్ని ప్రేమించాలనుకుంటే ఎలా ఉంటుంది..ఏమవుతుందనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదట ఏప్రిల్ 27న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకోని కారణాల వల్ల సినిమా తేదీ వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా మరో కొత్త విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మే 25న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రానికి కెమెరా: పీసీ శ్రీరామ్, సంగీతం: కీరవాణి, నిర్మాణ సంస్థ: దిల్‌రాజు ప్రొడక్షన్స్.ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లో ఎన్నికల హంగామా, విపరీతమైన ఎండలు, దానికి తోడు ఐపీఎల్ క్రికెట్ మ్యాచులు ఒక దానితో పోటీ పడి మరోటి ఇలా చాలా అడ్డంకులు ఎదురవుతుండడంతో సినిమా చూడటానికి ప్రేక్షకులు వస్తారా అని చిన్న సందేహంతో వాయిదా వేసినట్టుగా తెలుస్తోంది. ఈ హడావుడి అంతా ముగిశాక మే 25న లవ్ మీ సినిమాను ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

# కార్తీ సర్దార్‌కు సీక్వెల్




పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో కార్తీ హీరోగా ద్విపాత్రాభినయం చేసిన చిత్రం 'సర్దార్'. 2022లో విడుదలై సూపర్ హిట్ జాబితాలో నిలిచింది

. వసూళ్ల పరంగా రూ.100 కోట్లు సాధించింది. మినరల్ వాటర్ పేరుతో విక్రయించే తాగునీటిలో ఉండే శరీరానికి హాని కలిగించే అంశాలు, వాణిజ్య పరమైన రాజకీయాలను దర్శకుడు కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఇందులో హీరో కార్తీ పోలీస్ ఆఫీసర్‌గా, రా ఏజెంట్‌గా నటించి, ప్రేక్షకుల మనసులను గెలుచుకున్నారు.

యాక్షన్, థ్రిల్లర్ కోణంలో సాగిన ఈ చిత్రంలో రజీషా విజయన్, రాశీఖన్నా, లైలా,చుంకీపాండే ప్రధాన పాత్రలను పోషించగా జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చారు.
ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సీక్వెల్ సర్దార్ 2 రూపొందనుంది. కార్తీజన్మదినం సందర్భంగా మే 25న ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీపావళికి ఫస్ట్ లుక్ రిలీజ్ చేసి వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

ఈ దఫా సినిమాలో డ్రగ్స్ అక్రమ రవాణాను ప్రధానాంశంగా చేసుకుని 'సర్దార్-2'ను తెరకెక్కించాలని దర్శకుడు పీఎస్ మిత్రన్ ప్లాన్ చేసినట్టు సమాచారం.

ముఖ్యంగా సమాజానికి, యువతకు మాదకద్రవ్యాలు ఏ విధంగా హాని కలిగిస్తున్నాయే అంశంతో

యవతలో చైతన్యం, అవగాహన కల్పించేలా ఈ కథను సిద్ధం చేసినట్టు తెలుస్తుంది. అయితే, ఈ ప్రాజెక్టుపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

# విశ్వక్‌సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి



టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే గామి సినిమాతో హిట్ కొట్టిన ఈ కుర్ర హీరో తాజాగా మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో వస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఈ మూవీకి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అనంతరం మే 17న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను ఏప్రిల్ 27 సాయంత్రం 4.01 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వక్‌సేన్ మరోవైపు ÷ూ10లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# దేవరకొండతో ప్రశాంత్ నీల్ భేటీ

## సినిమా కోసమేనా అన్న ఊహాగానాలు





కెరీర్ పరంగా బిగ్గెస్ట్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల 'ఫ్యామిలీస్టార్'గా ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయారు. ప్రస్తుతం ఆయన దృష్టి గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్‌పైనే ఉంది. ఇదిలా ఉండగా, ఇటీవల హైదరాబాద్ వచ్చిన ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ ఆయన్ని కలిశారు. దీంతో వీరిద్దరి కాంబోలో కొత్త ప్రాజెక్ట్ ఉండొచ్చని పలు కథనాలు చక్కర్లు కొట్టాయి. అయితే, అందులో నిజం లేదని వాళ్ల టీమ్స్ క్లారిటీ ఇచ్చాయి.'సలార్'తో గతేడాది విజయాన్ని అందుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ప్రభాస్ హీరోగా నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.700 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ఘన విజయాన్ని అందుకుంది. దీనికి సీక్వెల్‌గా 'సలార్ శౌర్యంగపర్వం' రూపుదిద్దుకోనుంది. ఎపిక్ యాక్షన్ మూవీగా సిద్ధం కానున్న ఈ ప్రాజెక్ట్‌లో విజయ్ దేవరకొండ అతిథి పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. 'సలార్ 2' చివర్లో కనిపిస్తారని.. ఆయన రోల్ సినిమాలో ఆసక్తిగా ఉండనుందని టాక్. దీనిపై టీమ్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ నేపథ్యంలో వీరిద్దరూ కలిసింది కొత్త సినిమా కోసం కాదని.. 'సలార్ 2' కోసమేనని పలువురు అంటున్నారు.

# దీపక్ పరంబోల్‌తో అపర్ణాదాస్ ఏడడుగులు



'ఆదికేశవ'తో తెలుగువారికి సుపరిచితురాలైన నటి అపర్ణాదాస్. హీరో సోదరి పాత్రలో నటించి, ఇక్కడి ప్రేక్షకులను అలరించారు. తాజాగా వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. 'మంజుమ్మెల్ బాయ్స్'తో ఇటీవల విజయాన్ని అందుకున్న మలయాళీ నటుడు దీపక్ పరంబోల్‌తో ఆమె ఏడడుగులు వేశారు. కేరళలోని గురువాయూర్ దేవాలయంలో బుధవారం ఉదయం వీరి పెళ్లి ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాల పెద్దలు, సన్నిహితులు ఈ వేడుకకు హాజరయ్యారు. దీనికి సంబంధించిన ఓ ఫొటో తాజాగా నెట్టింట వైరల్‌గా మారింది. నెటిజన్లు కొత్త జంటకు శుభాకాంక్షలు చెబుతున్నారు. 'నాన్ ప్రకాశన్'తో నటిగా తెరంగేట్రం చేశారు అపర్ణాదాస్. 2019లో విడుదలైన 'మనోహరమ్' హీరోయిన్‌గా ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలోనే దీపక్ పరంబోల్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారి.. పెద్దల అంగీకారంతో ఇప్పుడు పెళ్లి చేసుకున్నారు. 2023లో విడుదలైన 'డాడా' అపర్ణాదాస్ కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం ఆమె మలయాళంలో తెరకెక్కుతోన్న 'ఆనంద్ శ్రీబాల' కోసం వర్క్ చేస్తున్నారు.

## చైన్ ఫార్మసీల భారీ డిస్కౌంట్ మందులపై

# తనిఖీలు చేయండి: సంజయ్ రెడ్డి

- డిస్కౌంట్ ల పేరుతో నాణ్యమైన మందులు ఇస్తున్నారా.?
- 50-80% తో ప్రజలకు విక్రయిస్తున్న మందుల నాణ్యత ప్రమణాలు తనిఖీ చేయాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని డిజి, డిసిఎ కి, తెలంగాణ ఫార్మా సొసైటీ విజ్ఞప్తి
- డ్రగ్స్ అండ్ కాస్మెటిక్ చట్టం 1940, రూల్స్ 1945 సెక్షన్ 65(2),(4),(9) నిక్కచ్చిగా అమలు చేయాలని ప్రజల ప్రాణాలను కాపాడాలి










**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఫార్మా సొసైటీ, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ (డిసిఎ)కి ఇచ్చిన మెమోరాండమ్‌లో, తెలంగాణలో చైన్ ఫార్మసీ విక్రయిస్తున్న మందుల నాణ్యతను తనిఖీ చేయాలని డిసిఎ డైరెక్టర్ జనరల్‌ను కోరింది.చైన్ ఫార్మసీలు రాష్ట్రంలోని తమ అవుట్‌లెట్ల ద్వారా, వారు ఉత్తరాఖండ్ ఆధారిత కంపెనీలతో థర్డ్ పార్టీ తయారీ ఒప్పందం ద్వారా ఔషధాలను తయారు చేస్తున్నారని ఇటీవల ఉత్తరాఖండ్ నుంచి తెలంగాణకు వచ్చిన కోట్లాది రూపాయల విలువైన నకిలీ మందులను డీసీఏ అధికారులు దాడులు చేసి సీజ్ చేయడంతో ఆ రాష్ట్రం నుంచి వస్తున్న మందుల నాణ్యతపై ప్రజలు ఆందోళన చెందుతున్నరని తెలంగాణ ఫార్మ సొసైటీ అధ్యక్షుడు సంజయ్ రెడ్డి పేర్కొన్నారు.అంతేకాకుండా, నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పిపిఎ) నిర్ణయించిన మందుల ఎంఆర్‌పిలు, చైన్ ఫార్మసీ ద్వారా వసూలు చేయబడిన ధరలు సరిపోలడం లేదని చైన్ ఫార్మసీలు తగ్గింపు అమ్మకాలపై రాష్ట్రంలోని ప్రజలు ,ఔషధ వినియోగదారులు (రోగులు) గందరగోళానికి గురవుతున్నారన్నారు.ఇంకా కొన్ని రకాల ఔషధాలపై డిస్కౌంట్లు ఇవ్వడంతో పాటు, చైన్ ఫార్మసీలు తమ సొంత బ్రాండ్‌లను జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ నిర్ణయించిన వాటి కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తోంది. దీని ప్రకారం, ఎన్‌పిపిఎ, కేంద్ర ప్రభుత్వం యొక్క సమగ్రతను ప్రజలు అనుమానిస్తున్నారని తెలిపారు.చైన్ ఫార్మసీ గ్రూప్ వినియోగదారులను ఆకర్షించడానికి భారీ డిస్కౌంట్లను అందించడం ద్వారా ఔషధ ధరల నియంత్రణ మండలి నిర్దేశించిన మందుల ధరలను ఉల్లంఘించిన ఈ విషయంలో డైరెక్టర్ జనరల్ జోక్యం చేసుకోవాలని కోరారు.చైన్ ఫార్మసీల యొక్క మరొక చట్టవిరుద్ధమైన చర్యను చూపుతూ, చైన్ ఫార్మసీల అవుట్‌లెట్‌లు వైద్యులు సూచించిన మందులకు బదులుగా వేరే మందులను భర్తీ చేస్తున్నారని ఆరోపనలున్నయి. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్ చట్టం ప్రకారం, ఫార్మసీ చట్టం యొక్క నిబంధనల ప్రకారం, రిటైల్ కౌంటర్‌లోని ఏ ఫార్మసిస్ట్‌లు మందులను ప్రత్యామ్నాయం చేయడానికి అనుమతించబడదు. ప్రత్యామ్నాయ ఔషధాలను భర్తీ చేయడం చట్టవిరుద్ధమని డీజీ డీసీఏ కి ఇచ్చిన ఈ మెయిల్ మెమోరాండంలో పేర్కొంది.ఒకవైపు చైన్ ఫార్మసీ లు ఔషధాలను తగ్గింపు ధరలకు విక్రయిస్తోంది, అయితే కొన్ని ఇతర ఔషధాలపై వారు ఎన్ పి పి ఎ యొక్క నిబంధనలను దాటవేసి, అధిక ధరలకు మందులను విక్రయిస్తున్నారు. ఎం ఆర్ పి తో మందుల కోసం రూ. 50 లేదా రూ. 100 ప్రముఖ కంపెనీలు తమ సొంత బ్రాండ్‌లతో భర్తీ చేయబడ్డాయి, దీని ఎమ్మార్పీ లు రూ. 150 లేదా రూ. 200. వాస్తవానికి మెడ్ ప్లస్ ఎంపీపీఏ ద్వారా నిర్ణయించబడిన ధరలు వారి నిబంధనలను తెలియని సామాన్య ప్రజలను మెడిప్లేస్ మోసం చేస్తోందన్నారు.డ్రగ్స్ అండ్ కాస్మెటిక్ చట్టం 1940, రూల్స్ 1945 సెక్షన్ 65(2),(4),(9) నిక్కచ్చిగా అమలు చేయాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని డిజి, డిసిఎ ని, తెలంగాణ ఫార్మా సొసైటీ కోరింది.చైన్ ఫార్మసీల ద్వారా భారీ డిస్కౌంట్ 50-80% తో ప్రజలకు విక్రయిస్తున్న మందుల నాణ్యత ప్రమణాలు తనిఖీ చేయాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. డీజీ డీసీఏ, చైన్ ఫార్మసీలు అమలు చేస్తున్న ఔషధ విక్రయాల చట్టవిరుద్ధమైన చర్యను, ఈ చట్టవిరుద్ధమైన మార్కెటింగ్ వ్యూహాన్ని ఆపడానికి వెంటనే తగిన చర్యలు తీసుకోనీ ప్రజల ప్రాణాలను కాపాడాలని తెలంగాణ ఫార్మా సొసైటీ , ప్రెసిడెంట్, ఏ సంజయ్ రెడ్డి కోరారు.

# కేసీఆర్‌తో టచ్‌లో ఉన్న కాంగ్రెస్ ముఖ్యులెవరు.?



ఎన్నికల ముందు మైండ్ గేమ్.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. లోక్‌సభ ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ టార్గెట్‌గా బీజేపీ, బీఆర్ఎస్ వేస్తున్న ఎత్తులు హస్తం పార్టీని డిఫెన్స్‌లో పడేస్తున్నాయి. ఒకవైపు రేవంత్ సర్కార్ పడిపోతుందని ఇప్పటికే రెండు పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల తర్వాత బీజేపీలో చేరతాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వీటిని సీఎం ఖండించకపోవడంతో విపక్షాలు అధికార పార్టీపై మరింత దూకుడు పెంచాయి. ఈ క్రమంలో తాజా ఎన్నికలు సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ అన్నట్లుగా మార్చేస్తున్నారు.

### కేసీఆర్ మైండ్‌గేమ్..

ఐదు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణం చేయగా, బీఆర్ఎస్ఎల్పీ నేతగా కేసీఆర్‌ను ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. ఇక అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు అధికార కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. ఇప్పటికే కీలక నేతలు బీఆర్ఎస్‌ను వీడారు. ముగ్గురు సిటింగ్ ఎమ్మెల్యేలు కూడా జంప్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేసే ప్రయత్నంలో కాంగ్రెస్ ఉండగా, రాజకీయ చతురుడైన కేసీఆర్ మైండ్‌గేమ్ మొదలు పెట్టారు. తమ పార్టీ నుంచి వెళ్తున్న నేతలు అడ్డుకోవడంతోపాటు, క్యాడర్‌లో జోష్ నింపేందుకు.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు 25 మంది తనతో టచ్‌లో ఉన్నారని సంచల వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతాయని సంకేతాలు ఇచ్చారు. బీజేపీ రేవంత్ సర్కార్‌ను వదిలి పెట్టదని హెచ్చరించారు.

### టచ్‌లో ఉన్నదెవరు.

ఇదిలా ఉంటే కేసీఆర్ వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో కలకలం రేపాయి. ఇప్పుడు ఆ పార్టీలో కొత్త చర్చ మొదలైంది. తాజాగా కేసీఆర్ ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలోనూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమతో చట్‌లో ఉన్నారని స్పష్టం చేశారు. దీంతో కేసీఆర్‌తో చట్‌లో ఉన్న ఆ 25 మంది ఎవరని అధిష్టానం ఆరా తీస్తున్నట్లు తెలిసింది. మరోవైపు ఇంటర్వ్యూలో బీజేఎల్పీ నేత మమేశ్వర్‌రెడ్డి గురించి కూడా కేసీఆర్ ప్రస్తావించారు. ఆయన కాంగ్రెస్ సర్కార్ త్వరలో పడిపోతుందని, డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందని చెబుతున్నాడని, బీజే పీ ఎంపీ లక్ష్మణ్ కూడా రాష్ట్రంలో ప్రభుత్వం పడిపోతుందంటన్నారని తెలిపారు.

### ముఖ్యమంత్రి మార్పుపై స్పందించ లేదు..

ప్రధాని మోదీ ఏదో కార్యక్రమానికి హైదరాబాద్ వస్తే సీఎం ఏవంత్ ఆప్ బడే భాయ్ హై, మై చోటే భాయ్ హై అనటం పైన కేసీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో కొందరిలో అనుమానాలు మొదలయ్యాయని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్‌లో ఉన్న కొందరు బీఆర్ఎస్‌తో టచ్‌లోకి వచ్చారని చెప్పారు. మీరు, మేము కలిసి గవర్నమెంట్ ఫామ్ చేద్దామని ప్రతిపాదనలు కూడా తెచ్చారని పేర్కొన్నారు. అయితే, టచ్‌లో ఉన్నది ఎవరో చెప్పేందుకు కేసీఆర్ నిరాకరించారు.

### 8-12 పార్లమెంట్ సీట్లు..

ఇక లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పుంజుకుంటుందని, 8 నుంచి 12 స్థానాల్లో తమ పార్టీ ఎంపీలు గెలుస్తారని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. అదే జరిగితే లోక్‌సభ ఎన్నికల తర్వాత రాజకీయాలు మారడం ఖాయం. అయితే ఇప్పుడున్న పరిస్థితిలో బీఆర్ఎస్ అన్ని సీట్లు గెలుస్తుందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు వచ్చిన సర్వేల్లో దాదాపు అన్నీ బీఆర్ఎస్‌కు 2 నుంచి 3 సీట్లు మాత్రమే వస్తాయని తెలిపాయి. కొన్ని సర్వేలు 0 నుంచి 1 వస్తాయని పేర్కొన్నాయి. ఈ క్రమంలో కేసీఆర్ 8 నుంచి 12 అనడం కూడా చర్చనీయాంశమైంది.


బల్లు వర్షిత ఇంటర్ సెకండ్ ఇయర్ లో 977/1000 మార్కులు సాధించి స్టేట్ టాప్ 15లోపున రాంక్ సాధించింది.



కొండ్లే సిరిలక్ష్మి ఇంటర్మీడియట్ సెకండియర్ లో 970 మార్కులు సాధించారు



బొమ్మగాని సిద్ధార్థ ఇంటర్మీడియట్ సెకండియర్ లో 969 మార్కులు సాధించారు



కొవ్వూరి వసంత్ కుమార్ ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ లో 847 మార్కులు సాధించారు



# సుప్రీం దెబ్బతో దిగివచ్చిన పతంజలి

### - క్షమాపణలు కోరుతూ భారీ ప్రకటనలు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** పతంజలి ప్రకటనల వివాదంలో సుప్రీం ఆదేశాలతో దిగివచ్చింది. భారీ ప్రకటనను ఇచ్చి క్షమాపణలు కోరింది. ఎన్నిసార్లు మందలించినా తీరు మార్చుకోవడం లేదంటూ సుప్రీంకోర్టు ఇప్పటికే అక్షింతలు వేసింది. ఆ తరవాత రామ్‌దేవ్ బాబాతో పాటు ఆచార్య బాలకృష్ణ స్పందించారు. కోర్టుకు క్షమాపణలు చెప్పారు. అయితే...పేపర్లలో పతంజలి ప్రకటనలు ఏ సైజ్‌లో అయితే వేస్తారో అదే సైజ్‌లో క్షమాపణలు చెబుతూ ప్రకటనలు వేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఇప్పటికే ఓ రోజు యాడ్స్ వేసిన పతంజలి వరుసగా రెండోరోజూ ప్రకటన ఇచ్చింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసినందుకు అందరినీ క్షమాపణలు కోరుతున్నట్టు అందులో పేర్కొంది. 'ఇప్పటి వరకూ మా ప్రకటనల్లో వచ్చిన తప్పులకు క్షమాపణలు కోరుతున్నాను. ఇలాంటి పొరపాటు మళ్లీ జరగకుండా జాగ్రత్తపడతాం. ఇకపై నిబద్ధతగా ఉంటాం అని పతంజలి ప్రకటించారు. సుప్రీంకోర్టు దెబ్బకి దిగొచ్చిన పతంజలి, క్షమాపణలు కోరుతూ న్యూస్‌పేపర్‌లలో భారీ ప్రకటనలు చేసింది. అంతకు ముందు సుప్రీంకోర్టు పతంజలిపై దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపింది. పతంజలి ఉత్పత్తులపై న్యూస్ పేపర్‌లలో భారీ ఎత్తున ప్రకటనలు ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. క్షమాపణలు కూడా అదే స్థాయిలో చెప్పాలని స్పష్టం చేసింది. జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహ్‌సనుద్దీన్ అమానుల్లాతో కూడిన ధర్మాసనానికి రామ్‌దేవ్ బాబా వివరణ ఇచ్చారు. దాదాపు 67 వార్తాపత్రికల్లో క్షమాపణలు కోరుతూ ప్రకటనలు ఇచ్చినట్టు వెల్లడించారు. వీటి కోసం తమ సంస్థ రూ.10 లక్షలు ఖర్చు చేసినట్టు తెలిపారు. అయితే...క్షమాపణలు చెప్పిన తీరునీ తప్పుబట్టింది కోర్టు. 'మీరు ఇచ్చిన ప్రకటనల సైజ్‌ని మార్చి మాకు చూపించకండి. వాటిని ఏ సైజ్‌లో ప్రింట్ చేయించారో చెప్పండి. ఇంత చిన్నగా ఉంటే మైక్రోస్కోప్‌లు పెట్టుకుని చూడాలా..? కేవలం పేపర్‌మీద కనిపిస్తే చాలదు. అందరికీ కనిపించాలని ఆదేశించింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588